RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 | సంచిక : 283 | ఆదిలాబాద్ | శనివారం, ఏప్రిల్ 05 , 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



## విద్యాశాఖపై సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్ : విద్యాశాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు, ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ జనరల్ సెక్రటరీ, మాజీ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యా వ్యవస్థలో లోపాలు, తీసుకురావాల్సిన సంస్కరణలపై వారు ఈ సందర్భంగా చర్చించారు.

## యూనస్‌తో మోడీ భేటీ



బంగ్లాదేశ్‌లో హిందువులతో సహా మైనారిటీలపై దాడులు జరగడం భారత్‌కు ఆందోళన కలిగిస్తోందని, ఈ అరాచకాలపై సమగ్రంగా దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బంగ్లాదేశ్ ఛీఫ్ అడ్వయిజర్ మహమ్మద్‌యూనస్‌తో భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రస్తావించారు. బాధితులకు బంగ్లాదేశ్ ప్రభుత్వం భద్రత కల్పిస్తుందన్న నమ్మకంతో ఉన్నామని ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు శుక్రవారం భేటీ అయ్యారు. గత ఏడాది ఆగస్టులో అప్పటి బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పదవి నుంచి వైదొలగి దేశం విడిచివెళ్లిన తరువాత భారత్, బంగ్లాదేశ్ నేతల మధ్య భేటీ జరగడం ఇదే మొదటిసారి. యూనస్‌తో మోడీ భేటీ తరువాత విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ ఈ వివరాలు తెలియజేశారు. సుస్థిర, ప్రగతిశీల, ప్రశాంత, ప్రజాస్వామ్య బంగ్లాదేశ్‌కు తమ మద్దతు ఉంటుందని ప్రజలే కేంద్రంగా ఉండే సంబంధాలకు భారత్ ప్రాధాన్యం ఇస్తుందని మోడీ పేర్కొనట్టు చెప్పారు. " బంగ్లాదేశ్‌తో సానుకూల, నిర్మాణాత్మక సంబంధాలను భారత్ కోరుకుంటోందని ప్రధాని తెలియజేశారు. సరిహద్దుల్లో అక్రమ వలసలను నియంత్రించాలని కోరారు.

సరిహద్దు భద్రత, సుస్థిరత కాపాడేందుకు చొరబాట్లను అడ్డుకోవాలని కోరారు" అని మిస్రీ తెలిపారు. .



## ప్రజావాణిలో 244 దరఖాస్తులు

### దరఖాస్థులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య

హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 244 దరఖాస్తులు అందాయి.పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 53, విద్యుత్ శాఖకు సంబంధించి 30, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 47, శాఖకు 21, ప్రవాసి ప్రజావాణికి 1,ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 199 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 47 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ దాక్టర్ జీ. చిన్నా రెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దరఖాస్థులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబందిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను వెంటనే పరిష్కరించారు.

# నిరుద్యోగులకు అండగా ఉంటాం

- వారికి ఉద్యోగాలు కల్పిస్తేనే
- తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం
- స్వయం ఉపాధి పథకాలకు 9 వేల కోట్లు కేటాయించాం
- వైటిపిఎస్ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క






హైదరాబాద్ : నిరుద్యోగ యువతీ యువకుల ఆశల నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాద్ సైబర్ గార్డెన్ లో శుక్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల కోటాలో ఉద్యోగాలు పొందిన జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్,హౌ హౌస్ కీపర్స్ తో పాటు టీజీపీఎస్సీ ద్వారా ఆర్థిక శాఖలో నూతనంగా నియామకమైన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ కు నియామక పత్రాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు.

"ప్రజా ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ, యువకుల కోసం,హౌ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే మా అందరికీ ఉద్యోగాలు వస్తాయి. వచ్చినటువంటి ఉద్యోగాల ద్వారా మా కుటుంబాల ఆర్థికంగా నిలబడటమే కాదు, ఆత్మగౌరవంతో బతకడానికి ఒక ఉపాధి దొరుకుతుందని దశాబ్దాల పాటు పోరాటం చేసిన నిరుద్యోగ యువతీ యువకులందరికీహౌ ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, వాళ్ళందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమంలో ముందుంటుందని స్పష్టంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పమని చెప్పిన సందేశాన్ని'' మీ అందరికీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.హౌ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆశించి పోరాడిన యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనేహౌ తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం ఉంటుందన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 59 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇందిరమ్మ



ప్రభుత్వం కల్పించిందన్నారు. ఉద్యోగ అవకాశాలు పొందలేని నిరుద్యోగ యువతీ యువకుల కోసం 9 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి పథకాలు అందించడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించామన్నారు. నా రాజకీయ జీవితంలో, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఒకే సంవత్సరం స్వయం ఉపాధి పథకాల కోసం 9 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చరిత్రలో లేదన్నారు.గత ప్రభుత్వం మాదిరిగా ప్రకటన చేయడం, వదిలేయడం లాంటి పని చేయకుండా రాజీవ్ యువ వికాస పథకం ప్రకటనకు ముందే దరఖాస్తుల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, సాంక్షన్, గ్రౌండింగ్ చేసేంత వరకు క్యాలెండర్ ఫిక్స్ చేసి ముందుగానే ప్రకటించమన్నారు. లక్షల మంది యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించడానికి హైదరాబాద్ నగరంలో ఐటీ సెక్టర్, నాలెడ్జ్ వ్యవస్థలను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. నాడు కొండలు గుట్టలు ఖాళీ ప్రదేశాలుగా ఉన్న హైటెక్ సిటీ ప్రాంతంలో ఐటి సెక్టార్ నెలకొల్పడానికి ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వేసిన పునాదులు, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు కూడా ఐటి సెక్టార్ ను అభివృద్ధి చేయడంతో ఈరోజు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం వల్ల ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు ఉన్న సంస్థలు ఇక్కడికి వచ్చి కంపెనీలు పెట్టడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని వివరించారు. హైదరాబాద్ నగరాన్ని విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మాణం అందులో స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్ నగర అభివృద్ధికి మౌలిక వసతులు కల్పన కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.ప్రపంచంలో పేరు ప్రఖ్యాతి పొందిన సంస్థలను తీసుకొచ్చి హైదరాబాద్ నగరాన్ని విస్తరించడంతో పాటు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి లక్ష 84 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఎంవోయూ చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్– రీజినల్ రింగ్ రోడ్‌హౌ మధ్యన చేయాల్సిన అభివృద్ధి పట్ల ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రగతి నిరోధకులు చేస్తున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉంటూ నిరుద్యోగ యువతీ యువకులు అభివృద్ధి వైపు ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశం, ప్రపంచంతో పోటీపడే విధంగాహౌ ప్రణాళికలు తయారు చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్తు మంత్రిమండలి ముందుకెళ్తున్నదని వివరించారుయాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన గత పాలకులు చాలా సంవత్సరాలుగా ఇవ్వకపోవడంతో చాలా మందికి వారి వయసు కూడా దాటిపోయి ఉద్యోగ ఆరాధన కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ప్రొడక్షన్ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ కు ప్రజాభిప్రాయ సేకరణ చేయించి, అనుమతులు తీసుకొచ్చి పనులు మొదలుపెట్టి పూర్తి చేశామన్నారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులుహౌ పూర్తి చేయడానికి అధికారులకు క్యాలండర్ ఫిక్స్ చేసి వారం, 15 రోజులు, నెల వారీగా సమీక్షలు చేసి పనులు పూర్తి చేయించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్లాంటును ప్రారంభించామన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా (భట్టి విక్రమార్క) నేను సమిష్టిగా ఆలోచన చేసి భూములు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని మాట ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అర్హత కలిగిన 112 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మా ప్రభుత్వం కల్పించిందన్నారు.



## పునరుద్ధరించిన కన్వేయర్ బెల్టు

### కొనసాగుతున్న స్టీల్ వ్యర్థ పదార్థాల తొలగింపు

### నిరంతరాయంగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలు, డి వాటరింగ్ ప్రక్రియ

### ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి,

హైదరాబాద్ : శుక్రవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి.సమీక్ష సమావేశం అనంతరం ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, మాట్లాడుతూ... సహాయక బృందాలు తమకు కేటాయించిన పనిని పూర్తి స్థాయిలో చేపడుతూ..సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.టన్నెల్ లోపల అత్యధికంగా పేరుకుపోయిన స్టీలు ను లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల 24 గంటల పాటు 5 ఎస్కావేటర్లు స్టీలు భాగాలను, ప్రమాద ప్రదేశంలో భారీగా ఉన్న రాళ్లను లోకో ట్రైన్ ప్లాట్ ఫామ్ పైకి తరలిస్తూ ,మట్టి తవ్వకాలు చేపడుతూ 100 మీటర్ల వరకు పునరుద్ధరించిన కన్వేయర్ బెల్టు ద్వారా మట్టి , బురదను,బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. . టన్నెల్ లోపల ఉన్న ఊట నీటిని నిరంతరం బయటకు పంపింగ్ చేస్తున్నట్లు తెలియ జేశారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులను కల్పిస్తూ, ఆహారం, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ సహాయక చర్యల పురోగతిపై ప్రతి రోజూ సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, నీటిపారుదల శాఖ డి ఈ శ్రీనివాసులు, , జి ఎస్ ఐ అధికారులు రాజ్ కుమార్, జె పి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే

## హరీశ్ రావు బహిరంగ లేఖ


హైదరాబాద్ :

రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న వికృత పాలన పట్ల తీవ్ర నిరసన

మీరు బోధిస్తున్న నీతి సూత్రాలను, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను సీఎం రేవంత్ రెడ్డి తుంగలో తొక్కుతున్నాడని లేఖలో పేర్కొన్న హరీశ్ రావుహరీశ్ రావు గారు లేఖలో పేర్కొన్న వివరాలు వారి మాటల్లోనే.. మీరు రాజ్యాంగ విలువల గురించి దేశం మొత్తం తిరిగి మాట్లాడుతుంటే, రేవంత్ తన అనాలోచిత, అవగాహనరాహిత్యం వల్ల నిత్యం రాజ్యాంగ్యాన్ని అవమానిస్తున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయిస్తే అటోమేటిక్ గా డిస్ క్వాలిఫై అయ్యేలా చట్టం చేస్తామని మీరు ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు విరుద్ధంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారు. ఇదే విషయంపై సుప్రీం కోర్టును సైతం అవమానపరిచే విధంగా అసెంబ్లీ లోపల, వెలుపల చేసిన రేవంత్ వ్యాఖ్యల పట్ల సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. దేశవ్యాప్తంగా బుల్డోజర్ రాజ్ ను వ్యతిరేకిస్తున్న మీరు తెలంగాణలో రేవంత్ రెడ్డి చేస్తున్న బుల్డోజర్ రాజ్ పాలనపై ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఇక్కడ హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరిట బుల్‌డోజర్లు పంపి పేద, మధ్య తరగతి ఇండ్లు కూలగొడుతున్నాడు. ఈ విధ్వంస పూరిత వైఖరి హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరి వందల ఎకరాల్లో విధ్వంసానికి తెరతీసింది. జాతీయపక్షి నెమలి సహా ఇతర పక్షులు, జంతువులు తమ ఆవాసాలు కోల్పోయాయి. మరోవైపు ఈ దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తూ నినదిస్తున్న హెచ్ సీ యూ విద్యార్థులు, ప్రొఫెసర్లపై పోలీసుల దాష్టీకం అందరిని తీవ్రంగా కలిచి వేసింది. ఒక్క మీ కాంగ్రెస్ పార్టీ మినహా హెచ్ సీ యూ విషయంపై ఎన్ ఎస్ యూ ఐ సహా అన్ని పార్టీలు, వర్గాలు తీవ్రంగా ఖండించాయి. వ్యతిరేకించాయి. రోహిత్ వేముల ఆత్మహత్య సమయంలో హెచ్ సీ యూ సందర్శించిన మీకు అప్పటి మా ప్రభుత్వం ఎస్కార్ట్ ఇచ్చి, పోలీసు బందోబస్తు ఇచ్చి నిరసన తెలిపేందుకు అవకాశం కల్పించిందన్న విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ సమయంలో ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హెచ్ సీ యూ విద్యార్థులకు మీరు హామీ ఇచ్చిన విషయం గుర్తుందా? నేడు అదే యూనివర్సిటీలో మీ సీఎం రేవంత్ రెడ్డి ఇంత దుర్మార్గం చేస్తుంటే మీరు మౌనంగా ఉండటం సెంట్రల్ యూనివర్సిటీతో సహా యావత్ తెలంగాణను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చేదాక కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సీ యూలో విధ్వంస కాండను ఆపలేదు. హెచ్ సీ యూ విషయంలో మీరు, మీ పార్టీ మౌనంగా ఉండడానికి కారణం తెలపాలని హెచ్ సీ యూ విద్యార్థులు, యావత్ తెలంగాణ ప్రజల తరుపున మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాం. మీరు క్రోనీ కాపిటలిజంకు వ్యతిరేకంగా మరియు అదానీ వ్యాపార విస్తరణపై దేశవ్యాప్తంగా గట్టిగా పోరాటం చేస్తుంటే, ఇక్కడ మీ ముఖ్యమంత్రి అదానీకి రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించారు. ఆదానీ సిమెంట్ ఫ్యాక్టరీ భూసేకరణ కోసం నల్గొండ జిల్లాలో రైతులపై పోలీసులు దాడి చేస్తే, మీరు మౌనంగా ఉండి పోయారు. ఫార్మావిలేజ్ పేరుతో పచ్చని పొలాల్లో చిచ్చు రేపి, ఆదివాసీ రైతులను చితగ్గొట్టి, బేడీలు వేస్తే మౌన మునిగా మిగిలిపోయారు.

ఒకవైపు మీరు మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే, మరోవైపు మీ ముఖ్యమంత్రి ఆయనను "బడే భాయ్" అని సంభోదిస్తున్నారు. ఇవన్నీ మీ అంగీకారంతో జరుగుతున్నాయా, లేక మీకు తెలిసి కూడా మౌనం వహిస్తున్నారా? అనే దానిపై తెలంగాణ సమాజం మీ నుండి స్పష్టమైన వివరణ ఆశిస్తున్నది. మీరు ప్రవచిస్తున్న నీతి సూక్తులను మీ ముఖ్యమంత్రి మరియు మీ కాంగ్రెస్ ప్రభుత్వం పాటించే విధంగా తగు సూచనలు ఇస్తారని ఆశిస్తున్నాను.

## తమిళనాడు నీట్ వ్యతిరేక బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి



వైద్యవిద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్ష నుంచి తమిళనాడు ను మినహాయించాలని గత కొన్నేళ్లుగా తమిళనాడు రాష్ట్రం డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై కేంద్రం, డీఎంకే ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ పరిణామాల వేళ స్టాలిన్ సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమిళనాడు పంపిన నీట్ వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ తిరస్కరించారు. ఈ విషయాన్ని సీఎం స్టాలిన్ రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు. " ఈ అంశంపై తమిళనాడు సర్కారు అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ.. నీట్ నుంచి మన రాష్ట్రాన్ని మినహాయించేందుకు కేంద్రం తిరస్కరిస్తోంది. ఇది దక్షిణాది రాష్ట్రాన్ని అవమానించడమే. అయితే వారు (కేంద్రం) మన అభ్యర్థనను తిరస్కరించొచ్చు కానీ .. మన పోరాటాన్ని ఆపలేరు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేసేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తాం.న్యాయ నిపుణులను సంప్రదిస్తాం" అని స్టాలిన్ అసెంబ్లీలో తెలిపారు. దీనిపై సమగ్రంగా చర్చించేందుకు ఏప్రిల్ 9న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. నీట్ పరీక్ష కారణంగా తమిళనాడులో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే అర్హత పరీక్ష నీట్ పరిధి నుంచి తమిళనాడును శాశ్వతంగా మినహాయించాలంటూ అక్కడి ప్రభుత్వం ఓ బిల్లును తీసుకొచ్చింది. దీని ప్రకారం 12 వ తరగతి మార్కుల ఆధారంగా విద్యార్థులకు వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. ఈ బిల్లును ఇప్పటికే 2021.2022లో రెండుసార్లు తమిళనాడు అసెంబ్లీ ఆమోదించింది. అనంతరం గవర్నర్‌కు పంపగా, పలుమార్లు తిరస్కరణకు గురైంది. దీంతో బిల్లులో కొన్నిమార్పులు చేసి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు.

# సంపాదకీయం

## మహోన్నత పార్లమెంటేరియన్

భారత దేశ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందిన నేత జగ్జీవన్ రామ్. అతి చిన్న వయస్సులో (27 ఏళ్లకే) శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యి రికార్డు సృష్టించిన ప్రజానాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, బాబూ జగ్జీవన్ రాం. పొలిటికల్ కింగ్ మేకర్‌గా రాజకీయంలో రాణించి, అధికారం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసమే పనే చేసిన మహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం. యాభై ఏళ్ళ పార్లమెంట్‌లో సభ్యునిగా కొనసాగిన సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం, షాబాద్ జిల్లా, ఛాందా గ్రామంలో శిబిరం, బసంతి దేవి దంపతులకు జగ్జీవన్ జన్మించారు. ఆయన ఒక పేద దళిత కుటుంబంలో జన్మించడంతో ఎన్నో అవమానాలను, ఛీత్కారలను ఎదుర్కొన్నారు. చిన్ననాడే తండ్రి చనిపోవడంతో సాంఘిక, ఆర్థిక ఇక్కట్ల మధ్య తల్లి వసంతీదేవి సంరక్షణలో తన చదువు కొనసాగించారు. రాత్రింబవళ్ళు భోజ్‌పురితో పాటు హిందీ, ఇంగ్లీషు, బెంగాలి, సంస్కృత భాషల్లో ప్రావీణ్యం సంపాదించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఇంటర్, కలకత్తా విశ్వ విద్యాయం నుంచి డిస్టింక్షన్‌లో బిఎస్సీ డిగ్రీ పూర్తి చేసి పట్టభద్రు డయ్యారు. పీజీ చదువు పూర్తి చేశారు. కార్మికుల కోసం పోరాడి 35వేల మంది కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అనేకమంది జాతీయ నాయకుల దృష్టిలో పడ్డారు. ఆయన జీవితకాలం 78 ఏళ్ళు అయితే అందులో 52 ఏళ్ళు రాజకీయ జీవితం గడిపారు. 1952లో భారత రిపబ్లిక్ తొలి లోక్‌సభ ప్రవేశించిన జగ్జీవన్‌రామ్ వరుసగా ఎనిమిది సార్లు గెలిచారు. ఏకధాటిగా 33 సంవత్సరాలు కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా ఆయన ప్రత్యేకత చాటుకున్నారు. మొదటి శ్రేణి పార్లమెంట్ రియన్‌గా నిలిచారు. మంత్రి మండలిలో అతి చిన్న వయసుడ్కెన జగ్జీవన్‌రామ్‌ను అందరూ 'బేబి మినిష్టర్' అని పిలిచేవారు. ప్రజలంతా ప్రేమతో 'బాబుజీ' అని పిలిచేవారు. వ్యవసాయ శాఖ మంత్రిగా, ఆహార శాఖ మంత్రిగా, రైల్వే మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో సేవలనందించిన ప్రగతిశీలి ఆయన. దామోదరం సంజీవయ్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చెయ్యటంలో కీలకపాత్ర పోషించారు. 1942లో కాంగ్రెస్ లో చేరి, జగ్జీవన్ 1969లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 1977లో ఇందిరా గాంధీతో విభేదించి పార్టీ నుంచి బయటకు వచ్చి 'ప్రజాస్వామ్య కాంగ్రెస్' పార్టీ ఏర్పాటు చేశారు. ఇంద్రాణిదేవితో బాబుజీకి 1935 జూన్ 1న వివాహం జరిగింది. ఇంద్రాణి కూడా స్వాతంత్ర్య సమరయోధురాలు. ఆయన కుమార్తె మీరాకుమార్ తండ్రి ఆదర్శాలతోనే పెరిగి, ఆయన బాటలోనే కేంద్రమంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా దేశానికి సేవలందించారు. బాబుజీ గొప్ప రచయిత అన్న సంగతి చాలా మందికి తెలియదు. ఆయన హిందీలో, ఇంగ్లీషులో రచనలు చేశారు. "భారత దేశంలో కులం సవాళ్ళు", " జీవన సరళి వ్యక్తిత్వ వికాసం" అను రెండు విశిష్ట గ్రంథాలను రాశారు. ఆయన గొప్ప అధ్యయనశీలి. ఉజ్జయినిలోని విక్రమ విశ్వ విద్యాయం 1967లో జగ్జీవన్‌రామ్‌కి 'డాక్టర్ ఆఫ్ సైన్స్' గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆయన సేవను మెచ్చిన కాన్పూర్ విశ్వవిద్యాయం 1968లో డాక్టరేట్‌తో సత్కరించింది. జగ్జీవన్ రామ్ అమూల్యరత్నం" అని గాంధీ ఒక సందర్భంలో రాశారు. 1986 జూల్కె 6వ తేదీన బాబూజీ తన తుదిశ్వాస విడిచారు. బాబు జగ్జీవన్ రామ్ వరుసగా ప్రజాప్రతినిధిగా, భారత దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన క్యాబినెట్ మంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా 1946 నుండి 1952 సంవత్సరం వరకు ఉన్నారు. ఆయన 1952 నుండి 1956 సంవత్సరం వరకు కేంద్ర సమాచార శాఖ మంత్రిగా ఉన్నారు. 1956 నుండి 1962 వరకు కేంద్ర రవాణా, రైల్వే శాఖ మంత్రిగా పనిచేశారు. 1962 నుండి 1963 సంవత్సరం వరకు ఆయన కేంద్ర రవాణా మరియు సమాచార శాఖ మంత్రిగా ఉన్నారు. 1966 నుండి 1967 సంవత్సరం వరకు కేంద్ర కార్మిక, ఉపాధి మరియు పునరావాస శాఖ మంత్రిగా పని చేశారు. 1967 నుండి 1970 వరకు కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. 1970–1974, 1977 – 1979 కేంద్ర రక్షణ మంత్రిగా ఉన్నారు.

1974 నుండి 1977 వరకు కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. సెప్టెంబర్ 1976 నుండి 1983 ఏప్రిల్ వరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అధ్యక్షుడిగా పని చేశారు. భారత ఉప ప్రధానమంత్రిగా, 1977 మార్చి 24 నుండి 1979 జూలై 28 వరకు విధులు నిర్వర్తించారు.

# కమనీయం రామయ్య కళ్యాణానికి

అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుమల తర్వాత రాష్ట్రంలో ఆరు పెద్ద దేవాలయాలు ఉండేవి... అవి దేవాదాయ శాఖచే 6ఏ టెంపుల్స్ గా గుర్తింపు పొందాయి. శ్రీశైలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయవాడ కనకదుర్గమ్మ, భద్రాచలం, వేములవాడ దేవాలయాలను 6ఏ టెంపుల్స్ అని పిలిచే వారు . 6ఏ అంటే ఆరు ఏ గ్రేడ్ టెంపుల్స్ అని అర్థం. రాష్ట్ర విభజన తర్వాత ఈ ఆరు ఏ గ్రేడ్ టెంపుల్స్‌లో వేములవాడ , భద్రాచలం తెలంగాణలోకి రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, భద్రాచలం మండలంలోని రెవెన్యూ గ్రామం భద్రాచలం. ఇక్కడ భక్త రామదాసు నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము కలిగిన గోదావరి నది దక్షిణ తీర పుణ్యక్షేత్రం. దీనిని భద్రాద్రి, శ్రీరామ దివ్యక్షేత్రం అనే పేర్లుతో కూడా పిలుస్తారు. పూర్వపు జిల్లా కేంద్రమైన ఖమ్మం పట్టణానికి 105 కి.మీ.ల దూరంలో ఉంది. పూర్వం భద్రుడు అను భక్తుడు శ్రీ రాముడుకి తపస్సు చేసి, తను ఒక కొండగా మారి తనపై శ్రీ రాముడు వెలసే విధంగా వరం పొందాడని అంటారు. ఆ కొండకు భద్రుడు పేరు మీద భద్రగిరి అని తరువాతి కాలంలో ఆ పట్టణానికి భద్రాచలం (భద్రం అచలం) అని పేరు స్థిరపడింది. గోల్కొండ నవాబు అబుల్ హసన్ తానీషా పాలనా కాలంలో భద్రాచల ప్రాంతానికి తహశీల్దారుగా కంచెర్ల గోపన్న పని చేసే వాడు. ఇక్కడికి సమీపంలోని నేలకొండపల్లి గ్రామానికి చెందిన గోపన్న శ్రీరామ భక్తుడు. తాను ప్రజల నుండి వసూలు చేసిన పన్ను (6 లక్షల రూపాయలు) సొమ్మును ప్రభుత్వానికి జమ చెయ్యకుండా, 1645 – 1680 మధ్య కాలంలో భద్రగిరిపై శ్రీ రాముడు వెలసిన ప్రదేశమందు రామాలయాన్ని నిర్మించాడు. సీతా రామ చంద్ర స్వాములకు



రకరకాల నగలు – చింతాకు పతకం, పచ్చల పతకం మొదలైనవి చేయించాడు. ఆ సొమ్ము విషయమై తానీషా గోపన్నను గోల్కొండ కోటలో బంధించగా, ఆ చెరసాల నుండి తనను విముక్తి చెయ్యమని రాముణ్ణి గోపన్న ప్రార్థించాడు. ఆ సందర్భంలో రామునిపై రచించి, పాడిన పాటలే రామదాసు కీర్తనలుగా ప్రసిద్ధి చెందాయి. గోపన్న కీర్తనలకు తన్మయత్వం చెందిన రాముడు, దేవాలయ నిర్మాణానికి ఉపయోగించిన ప్రభుత్వ సొమ్మును తానీషాకు చెల్లించి, గోపన్నకు చెరసాల నుండి విముక్తి ప్రసాదించాడని ఐతిహ్యం. అలా కంచెర్ల గోపన్నకు రామదాసు అనే పేరు వచ్చింది. దేవాలయమందు సీతా, లక్ష్మణ, హనుమంత సమేతంగా శ్రీరామ చంద్రుడు ఇక్కడ అత్మారాముని రూపంలో కొలువుతీరి ఉన్నాడు. సీత, రాముని తొడపై కూర్చొని ఉన్నట్లు ఇక్కడి విగ్రహాలు చెక్కబడి ఉన్నాయి. మరే దేవస్థానం లోనూ లేని ప్రత్యేకత ఇది. ప్రతి సంవత్సరం శ్రీరామ నవమికి వైభవంగా జరిగే సీతారామ కళ్యాణ ఉత్సవానికి అశేష ప్రజానీకం వస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కళ్యాణోత్స వానికి ముత్యపు తలంబ్రాలు, పట్టు వస్త్రాలు పంపించడం సాంప్రదాయం. ఇక్కడ శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరుగుతుంది. రామ దాసు చేయించిన వివిధరకాల నగలు దేవస్థానపు ప్రదర్శనశాలలో ప్రదర్శనకు ఉంచారు. భద్రాచలం లోని శ్రీరాముడిని వైకుంఠ రాముడు అని అంటారు. ఇక్కడి రాముడు వైకుంఠమునకు వెళ్ళిన తరువాత మరల భూమి మీదకి వచ్చి, తన భక్తుడైన భద్రుడి కోరిక తీర్చి భద్ర పర్వతంపై నిలిచాడు. భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామనవమి కళ్యాణ బ్రహ్మోత్సవాల సందడి ఊపందుకుంది. కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో 6న కళ్యాణం, 7న పట్టాభిషేకం నిర్వహించ నున్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఇప్పటికే భద్రాచలం పట్టణాన్ని అందంగా ముస్తాబు చేశారు. పట్టణ ప్రధాన కూడళ్లలో స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. రామాలయానికి, మిథిలా స్టేడియానికి రంగులు వేసి విద్యుత్ లైట్లను అలంకరించారు. రాములోరి కళ్యాణం, పట్టాభిషేకం జరిపే మిథిలా ప్రాంగణంలో సెక్టార్‌ల వారీగా బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలకు సుమారు లక్ష మందికి పైగా భక్తులు భద్రాచలం వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు తగ్గ ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తోంది. ఇప్పటికే అధికారులు శ్రీరామనవమి వేడుక నిర్వహణపై పలుమార్లు దేవస్థాన ఈవో రమాదేవి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లలో తలమునకలయ్యారు కళ్యాణ మహోత్సవంలో వినియోగించే తలంబ్రాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. సాధారణంగా రోజువారి నిత్య కళ్యాణంలో ఉపయోగించే తలంబ్రాలు పసుపు రంగులో ఉంటాయి. అయితే ఏడాది కోసారి నిర్వహించే కళ్యాణ మహోత్సవాల్లో మాత్రం తలంబ్రాలు ఎరుపు రంగులో ఉంటాయి. భద్రాద్రిలో ఈ తలంబ్రాలను ప్రత్యేకంగా తయారు చేస్తారు. బియ్యంలో పసుపు, కుంకుమ, నెయ్యి, బుక్కా, గులాములు, సుగంధ ద్రవ్యాలు కలిపి తలంబ్రాలను తయారు చేస్తారు. ఇలా తలంబ్రాలను తయారు చేయడం భక్త రామదాసు కాలం నుంచి ఆచారంగా వస్తోంది. గత కొన్ని సంవత్సరాల నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల భక్తులు.. వడ్లను గోటితో వలిచి సీతారాముల కళ్యాణంలో వినియోగించేందుకు భద్రాచలం తీసుకువస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా, వరంగల్, కరీంనగర్, కొత్తగూడెం, మణుగూరు, హైదరాబాద్?లోని భక్తులు గోటితో వలిచిన వడ్లను స్వామివారికి సమర్పిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భద్రాద్రి రామయ్యకు కోటి గోటి తలంబ్రాలు సమర్పిస్తున్న మహిళలు ఈ ఏడాది 2 క్వింటాళ్ల వడ్లను వలిపించి భద్రాద్రి సన్నిధికి అందించారు. ఈనెల 6న జరగనున్న సీతారాముల కళ్యాణం మహోత్సవంలో ఈ కళ్యాణ తలంబ్రాలను వాడనున్నారు. శ్రీరామనవమి రోజున తలంబ్రాలకు 60 కౌంటర్లు, ప్రసాదాలకు 19 కౌంటర్లు ఏర్పాటు చేశారు. ముత్యాల తలంబ్రాల పొట్లాలను ఆర్టీసీ కార్గో, ద్వారా బుక్ చేసుకున్న వారికి పంపిస్తారు. నేరుగా కౌంటర్ల లోనూ విక్రయించ నున్నారు. ఈ ఏడు రాష్ట్ర ప్రభుత్వం 2.50 కోట్ల నిధులను మంజూరు చేసింది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆన్‌లైన్‌లో సైతం భక్తులు కళ్యాణోత్సవాలను వీక్షించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడు ఏప్రిల్ 5న ఎదుర్కోలు, 6న కళ్యాణం, 7న పట్టాభిషేకం, 8న సదస్యం, 9న తెప్పోత్సవం, 10న ఓంజల్ సేవ, 11న వసంతోత్సవం, 12న చక్రతీర్థం పుష్పయాగం నిర్వహించ బడతాయి. తద్వారా బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి కానున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రప్రథమంగా ప్రభుత్వ పక్షాన పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించ నున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# బెట్టింగ్ యాప్‌లను నిషేధించలేరా?

ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు.. ఇలా చెప్పుకుంటూపోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన రాష్ట్రాల్లో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వర్టైజ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌లను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు. కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు కూడా ఉన్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు కొంతమంది ఇవి నిషేధించినవని, వీటి తీవ్రత ఈ స్థాయిలో ఉంటుందని తెలియక ప్రమోట్ చేశామని తప్పించుకుంటున్నారు. ఇదే బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబారు లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆ యా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. మన రాష్ట్రంలో 1974లో ఎ.పి. గేంబ్లింగ్ యాక్ట్ వచ్చినా గోవా, సిక్కిం తదితర రాష్ట్రాల్లో ఉండడంతో ఇక్కడ నియంత్రణ సాధ్యం కాలేదు. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది.

ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు కేంద్ర రెవెన్యూ సెక్రటరీయే ప్రకటించారంటే దీని ఆదాయంపై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో అర్థమౌతోంది. ప్రజలు ఎలా పోయినా పరవాలేదు. మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. అంటే సులభంగా ఆదాయం రావడమనేది ప్రజలకే కాదు, ప్రభుత్వాలకు కూడా అలవాటయ్యిందనే వాదనలకు బలం చేకూర్చినట్లయ్యింది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందనే పేరుతో దీనిపై నియంత్రణ చేయకపోవడం దుర్మార్గం. ఈ ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే.. విలాసాల కోసమో, సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతోనో మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు ఎందుకని ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదు? సాంఘికంగా ఇంతటి ప్రభావాన్ని చూపుతున్నవాటిని ఎందుకు నిషేధించలేకపోతున్నవి? కేవలం వీటి ద్వారా ప్రభుత్వాలకు వచ్చే ఆదాయమే కొలమానమా? ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి గురించి నిత్యం వల్లె వేస్తూ వుంటుంది. మరి యువత ఈ బెట్టింగ్, జూదం యాప్‌ల ద్వారా నాశనమైపోతుంటే పట్టనట్లుండడం ఏం దేశభక్తి? ఇటువంటి వాటిని నిషేధించవద్దని ఎవరూ చెప్పలేదు. మరి ఎందుకు నిషేధించడం లేదు? అనేక దేశాల్లో 1949 లోనే ఇటువంటి బెట్టింగ్, జూదాలను సంఘ విద్రోహ చర్యలుగా పరిగణించి నిషేధించాయి. మన దేశంలో కూడా దేశవ్యాప్తంగా ఒకే చట్టం రావాలి.

వీటిని అడ్డగోలుగా ప్రమోట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వీటి సూత్రధారులను, మోసగించి విదేశాలకు పారిపోయిన వారిని దేశంలోకి రప్పించి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి. యువత బెట్టింగ్, జూదం, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా పరివర్తన కలిగించాలి. యువతకు ఉపాధి కల్పనపై ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలి. కుటుంబాల్లో కూడా ఇటువంటి జూదాల జోలికి వెళ్లకుండా రెగ్యులర్‌గా కనిపెట్టుకుంటూ ఉండాలి. అప్పుడే యువతను ఈ బెట్టింగుల నుండి కాపాడుకోగలం.

# పాత్రికేయం- బాధ్యత, ప్రమాణాలు



పాత్రికేయ వృత్తి, మరో మాటలో చెప్పాలంటే జర్నలిజం, సమాజానికి వార్తలు, అలాగే సమాచారాన్ని అందించే ఒక గౌరవ ప్రదమైన, కీలకమైన వృత్తి. అయితే, ఈ గౌరవంతో పాటు, పాత్రికేయులపై బాధ్యత కూడా ఉంటుంది. వారు అందించే సమాచారం ఖచ్చితమైనదిగా, నిష్పక్షపాతంగా, ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి. సంఘటనలు, వాస్తవాలు, ఆలోచనలు, వ్యక్తుల పరస్పర చర్యల గురించి సమాజానికి సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత పాత్రికేయులదే. పాత్రికేయ ప్రమాణాలు అనేవి ఈ వృత్తిలో పనిచేసే ప్రతి ఒక్కరూ పాటించవలసిన నియమాలు, నైతిక విలువలు, ప్రవర్తనా సూత్రాల సముదాయం. ఈ ప్రమాణాలు ముఖ్యంగా సత్యం, నిష్పక్షపాతం, బాధ్యత, గౌరవం, పారదర్శకత అనే పునాదులపై ఆధారపడి ఉంటాయి. పాత్రికేయులు నిజాయితీతో కూడిన సమాచారాన్ని అందించడానికి కట్టుబడి ఉండాలి. వారు ప్రచురించే సమాచారం కచ్చితమైనదిగా, వాస్తవాల ఆధారంగా మరియు సంపూర్ణంగా ఉండేలా జాగ్రత్త వహించాలి. పాత్రికేయులు తమ వ్యక్తిగత అభిప్రాయాలు లేదా రాజకీయ, సామాజిక దృక్పథాలు వార్తల నివేదనపై ప్రభావం చూపకుండా నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. వాదనలు, అభిప్రాయాలు, వాస్తవాలను స్పష్టంగా వేరు చేయాలి. మీడియా ప్రతినిధులు సమాజం, పాఠకులు మరియు తమ వృత్తి పట్ల బాధ్యత కలిగి ఉండాలి. వారు ప్రచురించే తప్పుడు వార్తలు, అపార్థాలు లేదా అసత్య ప్రచారం వల్ల కలిగే పరిణామాలకు బాధ్యత వహించాలి. పాత్రికేయులు వ్యక్తుల గోప్యతను, గౌరవాన్ని కాపాడాలి. వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను అనవసరంగా ప్రచురించ కూడదు. పాత్రికేయులు తమ వార్తల మూలాలు, సమాచారాన్ని సేకరించిన పద్ధతులు, ముఖ్యంగా క్షమాపణ చెప్పాల్సిన సందర్భాలను బహిర్గతం చేయాలి. ఒకవేళ తప్పులు జరిగితే, వాటిని నిర్భయంగా అంగీకరించాలి, సరిదిద్దాలి. పాత్రికేయ ప్రమాణాలు ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను, సామాజిక న్యాయాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి నైతికత, నిజాయితీ మరియు బాధ్యతతో కూడిన పాత్రికేయత్వానికి మార్గదర్శకాలుగా ఉంటాయి. పాత్రికేయుల నిబద్ధత అంటే వారు తమ వృత్తిని నిజాయితీగా, నిష్పక్షపాతంగా మరియు బాధ్యతాయుతంగా నిర్వహించడానికి దృఢంగా ఉండటం. వారు ప్రజలకు కచ్చితమైన మరియు సమతుల్య సమాచారాన్ని అందించడానికి నిరంతరం ప్రయత్నించాలి. తమ వ్యక్తిగత అభిప్రాయాలు లేదా ప్రయోజనాలు తమ పనిని ప్రభావితం చేయకుండా చూసుకోవడం వారి ముఖ్య కర్తవ్యం. పాత్రికేయులు తమ పనిని రాజకీయ లేదా ఆర్థిక ఒత్తిడి లేకుండా నిర్వహించడానికి స్వేచ్ఛగా ఉండాలి. పాత్రికేయులు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పని చేయాలి మరియు ప్రజలకు సమాచారం మరియు అవగాహన కల్పించడానికి ప్రయత్నించాలి. పాత్రికేయుల నిబద్ధతలో అనేక అంశాలు ఉంటాయి. పాత్రికేయులు నిజాయితీగా ఉండాలి. వారు సేకరించే నివేదించే సమాచారం ఖచ్చితమైనదని నిర్ధారించుకోవాలి. పాత్రికేయుల నిబద్ధత ప్రజాస్వామ్య సమాజానికి చాలా ముఖ్యమైనది.

వారు ప్రజలకు ఖచ్చితమైన మరియు సమతుల్య సమాచారాన్ని అందించినప్పుడు, ప్రజలు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు ప్రభుత్వం, ఇతర సంస్థలను జవాబుదారీగా ఉంచడానికి వీలవుతుంది. అయితే, పాత్రికేయుల నిబద్ధతకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. రాజకీయ లేదా ఆర్థిక ఒత్తిళ్లు, తప్పుడు సమాచారం వ్యాప్తి, వ్యక్తిగత భద్రతా సమస్యలు వంటి అనేక అంశాలు వారి పనిని ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ, పాత్రికేయులు తమ నిబద్ధతను కొనసాగించడానికి మరియు ప్రజలకు ఖచ్చితమైన, సమతుల్య సమాచారాన్ని అందించడానికి నిరంతరం కృషి చేయడం చాలా అవసరం. పాత్రికేయ ప్రమాణాలను పాటిస్తూ, నిబద్ధతతో పనిచేయడం ద్వారా వారు సమాజంలో విశ్వసనీయతను కాపాడుకోవచ్చు మరియు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చు.

## పేకాట స్థావరం పై పోలీసుల మెరుపు దాడి 62,000 రూపాయల నగదుతో పాటు 9 సెల్ ఫోన్ లు స్వాధీనం.



జన్నారం, ఏప్రిల్ 4(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కలమడుగు గ్రామ శివారులో ఉన్న కోళ్ల ఫామ్ లో పేకాట ఆడుతున్న తొమ్మిది మంది వ్యక్తులను పట్టుకున్నామని స్థానిక ఎస్సై రాజవర్ధన్ తెలిపారు.ఆయన కథనం ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు కోళ్ల ఫామ్ పై దాడి చేయగా 9 మంది వ్యక్తులతో పాటు అరవైరెండు వేల నగదు,9 ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు.ఎస్ఐ మాట్లాడుతూ పేకాట ఆడితే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ




రంగారెడ్డి జిల్లా ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సన్న బియ్యం పంపిణీ పైవీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇప్పటికే అన్ని మండల, గ్రామ కేంద్రాల్లో నిర్వహించడం జరిగిందన్నారు.స్థానిక మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళికమరింత ముందుకు తీసుకుపోవడానికి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లనుఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలోనిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనివిస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు,పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికేరంగారెడ్డి జిల్లాలో 57 శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల (రేషన్ షాప్)దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రాబోయే రెండు రోజుల్లో పంపిణీచేయాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీలో ఎలాంటిఅవకతవకలు జరుగకుండా ప్రత్యేకంగా శ్రద్ధ వహించి పంపిణీ చేయాలనిఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లాపౌర సరఫరాల అధికారులు శ్రీనివాస్, గోపీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

**వి హెచ్ పి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు**



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 04(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ రాంబాబు, జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, పట్టణ అధ్యక్షుడు మురళి భట్టాడ్ కోరారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని గొడుగుగేరి అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 6 ఆదివారం ఉదయం 9. 45 నిమిషాలకు పళ్ల హనుమాన్ మందిర్ నుండి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ర్యాలీ బ్రాహ్మణవాడి రామ్ మందిర్ దగ్గరకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమాలతో ముగిస్తుందని హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై ఐక్యతను చాటి విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కడుదాసు ప్రవీణ్, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక వడ్ల శ్రావణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, చెన్నారెడ్డి, ఆకాష్, రాఘవేంద్ర, అనిల్ తదితరులు

## కన్నుల పండుగగా రాజ్యాంగ పరిరక్షణ యాత్ర: ఎమ్మెల్యే

వేములవాడ, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్ద శుక్రవారం ఉదయం జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో అధిక సంఖ్యలో, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 04(వుదయం ప్రతినిధి) నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో కూలీలు చేస్తున్న కమతాల పనులను చూసి, ఎన్ని రోజుల నుంచి పని చేస్తున్నారని, రోజుకు ఎంత కూలీ పడుతుందని కూలీలను అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎన్ని గంటలకు పనికి వస్తున్నారని, ఎన్ని సార్లు హాజరు తీసుకుంటున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ ను అడిగారు. అయితే ఉదయం 7 గంటలకు వచ్చి మధ్యాహ్నం 12 వరకు పని చేస్తామని కూలీలు కలెక్టర్ కు తెలిపారు. ఉపాధి కూలీలకు ఏర్పాటు చేసిన టెంట్, నీటి వసతినీ ఆమె చూశారు. గత ఏడాది ఎన్ని రోజులు ఉపాధి పనులు చేశారని అక్కడి కూలీలతో ఆరా తీశారు. అప్పక్ పల్లిలో దేవమ్మ అనే మహిళ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, గత ఫిబ్రవరి 21న సీఎం రేవంత్ రెడ్డి ఆ ఇంటి పనులకు శంకుస్థాపన చేశారు. అయితే శుక్రవారం కలెక్టర్ సీఎం శంకుస్థాపన చేసిన ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించాలని పంచాయతీ కార్యదర్శికి ఆమె సూచించారు. అలాగే గ్రామంలో మరో ఇద్దరు షమీ బేగం, ఆశా బేగం ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. షమీ బేగం ఇంటి నిర్మాణ ఇంకా బేస్ మెంట్ పూర్తి కాక పోగా, ఆశా బేగం ఇంటి నిర్మాణం బేస్ మెంట్ పూర్తి అయింది. ఆయా నిర్మాణ పనులను చూసిన కలెక్టర్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తే దశల వారీగా ఇంటి నిర్మాణానికి డబ్బు విడుదల అవుతుందని లబ్ధిదారులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

**కూలీలకు వందరోజుల పని కల్పించాలి....**

ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు వందరోజుల పని కల్పించి, రోజుకు రూ.300 లకు పైగా కూలీ డబ్బు వచ్చేలా పనులు చేయించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం ధన్వాడ మండలం మంది పల్లి శివారులోని ఓ గుట్టపై కొనసాగుతున్న ట్రెంచెస్ పనులను పరిశీలించారు. పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి రోజుకు ఎంత డబ్బు వస్తుందని, వచ్చిన డబ్బు మీ బ్యాంకు ఖాతాలో జమ అవుతుందా? లేక బిపిఎం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వద్ద తీసుకుంటున్నారా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. కొందరు కూలీలు తమకు ఇంతవరకు కూలీ డబ్బులు రాలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని ఏపీఓ ను ఆమె ఆదేశించారు. కూలీలకు క్షేత్రస్థాయిలో కల్పించాల్సిన కనీస వసతులను ఏర్పాటు చేయాలని చూపించారు. ఆ తర్వాత ధన్వాడ మండల కేంద్రంలో రూఫ్ లెవెల్ నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం నెలరోజుల లోపు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు ఎన్ని వచ్చాయని ఎంపీడీవో సాయి ప్రకాష్, అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, ధన్వాడ తహసిల్దార్ సింధుజ, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



దమ్మపేట, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండల పరిధిలోని గొర్రె గుట్ట గ్రామంలో శుక్రవారం జరిగిన సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వీరికి కమిటీ వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అదే విధంగా ఈ కార్యక్రమం తలపెట్టిన కమిటీ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు అదే విధంగా రాష్ట్రంలోని ప్రజలందరూ ఆ సీతారామాంజనేయ స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాను ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కాసాని నాగప్రసాద్, కొయ్యల అచ్యుత్ రావు, ఎర్రా వసంతరావు, గ్రామ మాజీ సర్పంచ్ మడకం సుశీల రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు లేబర్ ను మొబలైజ్ చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 04(వుదయం ప్రతినిధి) ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు మంచి సీజన్ అని పెద్ద ఎత్తున లేబర్ ను మొబలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపిడిఓలను ఆదేశించారు.శుక్రవారం ఉపాధిహామీ పథకం పనులు, సెర్ప్ కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, డిఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ మండల ప్రత్యేక అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు లేబర్ ను మొబలైజ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి వారానికి సంబంధించి బుధ, శనివారం డిమాండ్ అందజేయాలని ఎంపిడిఓలకు సూచించారు. ఈ మూడు నెలలు అత్యంత కీలకమని ఈ మూడు నెలల్లో 80 రోజుల పని దినాలు పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలి రేటు 300 నుండి 307 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు వేజ్ రేట్ తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిమాండ్ కు తగినట్లు పనులు జరిగేలా కార్యాచరణ తయారు చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పనులు పర్యవేక్షణ చేయాలని, కొలతల్లో వ్యత్యాసం రావొద్దని, సామాజిక తనిఖీల్లో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. వేజ్ పెరిగితే మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని అన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలి ఉదయం 6 నుండి 11 గంటల వరకు సాయంత్రం 4 గంటల 6 గంటల వరకు చేపించాలని సూచించారు. పనులు జరిగే ప్రదేశాల్లో తగు రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.మహదేవపూర్, మహా ముత్తారం, పలిమెల మండలాల్లో 5 వేల మంది రైతుల భూముల్లో వెదురు పెంపకం చేపట్టేందుకు ఈ నెల 15వ తేదీ వరకు రైతులను ఎంపిక చేయాలని సూచించారు.యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 50 శాతం మహిళా సంఘాలకు కేటాయించాలని, మహిళా సంఘాల జాబితా తయారు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఎంపిక చేసిన సంఘాలకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా మహిళలకు కమిషన్ వస్తుందని తద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ఆ కమిషన్ దోహదపడుతుందని తెలిపారు. చేయూత (వృద్ధాప్య పింఛను) పొందుతున్న వ్యక్తి భర్త లేదా భార్య మరణిస్తే వారిలో జీవించి ఉన్న ఒకరికి పింఛను మంజూరు చేయుటకు మున్సిపల్, మండల స్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని సూచించారు. తప్పుడు మార్కింగ్ చేయొద్దని వాళ్లకు వచ్చేటువంటి చేయూత వృద్ధాప్య పింఛన్ల ఎంతో ఆసరా అవుతుందని, తక్షణమే పింఛన్లు మంజూరుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. పింఛన్లు పొందుతున్న జాభితా డిఆర్డీఓ కార్యాలయం నుండి తీసుకోవాలని సూచించారు.ఆత్మహత్య చేసుకున్న రైతులకుజాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద ఆర్థిక సహాయం అందచేయుటకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు.సదరం సర్టిఫికెట్లు పొందిన దివ్యాంగులు సదరం నుండి యుడిఐకి మార్చుటకు దివ్యాంగులకు అవగాహన కల్పించి యుడిఐకి మారే విధంగా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జూన్ 2 వ తేదీ నుండి యూనిఫామ్స్ పంపిణీ చేయాల్సి ఉన్నందున మండల స్థాయిలో యూనిఫామ్స్ కుట్టడానికి స్వయం సహాయక మహిళా సంఘాలను ఎంపిక చేయాలని తెలిపారు. స్కూల్ యూనిఫామ్స్ కుట్టడం పూర్తి అయిన తదుపరి మహిళా సంఘాలకు ఇతర కుట్టు పనుల అవకాశాలు కల్పించాలని తెలిపారు. భూపాలపల్లి, కాటారం డివిజన్లలో మహిళా స్వయం సహాయ సంఘాలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు భూమి కేటాయింపు చేయాలని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన మహిళ సంఘాల సభ్యులకు ప్రమాద బీమా ద్వారా ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో 267 పాఠశాలల్లో 4 అంశాలలో 940 పనులు చేపట్టామని, ఇప్పటి వరకు 381 పనులు పూర్తయ్యాయని 559 పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పూర్తయిన పనులకు బిల్లులు చెల్లింపు చేసేందుకు ఈ నెల 11వ తేదీ వరకు అన్ని బిల్లులు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బిల్లులు చెల్లింపు కోసం కార్యాలయాలకు వస్తున్నారని సంవత్సరం నుంచి ఎందుకు పెండిగ్ ఉంచారని పిఆర్, గిరిజన ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటారం డివిజన్ లో మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నివేదిక అందజేయాలని సూచించారు. మంజూరైన ఇండ్ల పనులు చేపట్టేందుకు తక్షణమే మార్కింగ్ చేయాలని ఆదేశించారు. మండల వారీగా మంజూరైన ఇండ్లు ప్రగతి వివరాలను ఎంపీడీఓలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు అమలును వేగవంతం చేయాలని నిర్లక్ష్యం వహించొద్దని ఆయన సూచించారు. నూతన రేషన్ కార్డులు జారీ కొరకు మీ సేవా, ప్రజాపాలన గ్రామసభలో వచ్చిన ప్రతి దరఖాస్తు విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అలాగే రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు జత చేసేందుకు వచ్చిన దరఖాస్తులను సైతం విచారణ పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డిఓ నరేష్, పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ, విద్యాశాఖ అధికారి రాజేందర్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఆర్డిఓ రవి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 04(వుదయం ప్రతినిధి) జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు మై కెరియర్ మై ఫ్యూచర్ అనే అంశంపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు ఏ కోర్స్ తీసుకుంటే జీవితంలో సెటిల్ అవుతారో వంటి అవగాహన కార్యక్రమాన్ని తెలంగాణ విద్యాశాఖ, టీ షార్ట్ లైవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ప్రోగ్రాం లో రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ రమేష్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సీఈఓ జయప్రద, ఫ్యాకల్టీ ఆఫ్ ఎస్ సి ఆర్ టి ఈడి మధుసూదన్ రెడ్డి,స్వచ్ఛంద సంస్థ లవ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పాస్ అయిన తర్వాత ఇంటర్మీడియట్ కోర్సులో ఎంపీసీ, బైపిసి ,సిఇసి,పాలిటెక్నిక్, అగ్రికల్చర్ యూనివర్సిటీ , ట్రిబుల్ ఐఐటి, హార్టికల్చర్ వివిధ కోర్సులలో చేరే విధానము ,కోర్సు ఎన్ని సంవత్సరాలు పూర్తి అవుతుంది కోర్సుల వల్ల కలిగే లాభాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు, హెచ్ భాను ప్రకాష్, ప్రతాప్ ,శశిరేఖ, మంగళ, నిర్మల పాల్గొన్నారు.

## నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

ఆదిలాబాద్, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): మంచి నీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు శుక్రవారం రోడ్డెక్కారు. నార్నూర్ మండల కేంద్రంలోని విజయనగర్ కాలనీలో గ్రామస్థులు కలిసి ధర్నా నిర్వహిచారు. ఈ సందర్భంగా గత వారం రోజుల నుంచి నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు.
అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం దక్కకపోవడంతో నిరసన వ్యక్తం చేశామన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే నీరందించాలని కోరారు.

## హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

నిర్మల్, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): శ్రీరామనవమిని పురస్కరించుకొని హిందు వాహిని భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈనెల 6న నిర్వహించనున్న శ్రీరామ వీర హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు విఠల్ కోరారు. శుక్రవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హనుమాన్ మాలాదారులు, జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. పతికే రాజేందర్, హిందు వాహిని, బజరంగదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## దేశ సేవ కోసం యువత ముందుకు రావాలి

## బాపన్ పల్లి మాజీ సర్పంచ్ గవినోల శ్రీనివాస్



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 04(వుదయం ప్రతినిధి) దేశ సేవ కోసం యువత ముందుకు రావాలని అప్పుడే తమ దేశాన్ని తాము రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంటుందని బాపన్ పల్లి మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త గవినోళ్ళ శ్రీనివాస్ అన్నారు. మిల్కా సింగ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇండియన్ ఆర్మీకి ఎంపికైన 14 మంది యువకులను ఆయన శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ దామర్ గిద్ద మండలం లోని దామర్ గిద్ద, బాప న్ పల్లి, తండా, ముస్తపేట్ గ్రామలకు చెందిన యువకులు మిల్క సింగ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇండియన్ ఆర్మీ కీ ఎంపిక అయినందుకు ఆయా గ్రామాల ప్రజలకు గర్వకారణంగా ఉందని అన్నారు. ఎలాంటి ఫీజు తీసుకోకుండా ఫ్రీగా కోచింగ్ పొందిన యువకులను చూస్తుంటే గర్వకారణంగా ఉందన్నారు.వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఫ్రీ గా కోచింగ్ ఇచ్చిన అకాడమీ డైరెక్టర్ కావలి మహేష్ నీ ఆయన ఈ సందర్భంగా అభినందించారు. స్థానిక శాసనపల్లి రోడ్డు లో గల కార్యాలయం లో అకాడమీ డైరెక్టర్ మహేష్ తో పాటు ఎంపికైన టి ఆనంద్, బి రవికుమార్, వివేక్,ఉషన్,అనిల్ కుమార్,శ్రీకాంత్, చింటూ నాయక్, శ్రీకాంత్, కృష్ణ, ఉషానప్ప, శివ, సిద్దు, యోగేష్,పవన్,రఘువర్ధన్ లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో బాప న్ పల్లి గ్రామానికి చెందిన గవి నోళ్ల ఉదయ్ కుమార్, రంగని మాణికంఠ, సునీల్, ముంకాన్ పల్లి మైనొద్దీన్ లు

## చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ కు వచ్చే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని శుక్రవారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, వాకర్స్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 6వతేది న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం






జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 04(వుదయం ప్రతినిధి) ఈనెల 6తేదీన మందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తిరునగరి నవీనాచార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండల కేంద్రానికి సమీపంలోని మందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవము కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు దానిలో భాగంగా 5వతేదీ శనివారం అధ్యయనోత్సవము, ప్రబంధ ప్రారాయణం తోపాటు రాత్రి 8 గంటలకు చాత్మర కార్యక్రమం 6వ తేదీ ఉదయం భగవత్ పుణ్యా వచనము అంకురార్పణ, ధ్వజారోహనము కార్యక్రమాలతో పాటు సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు 7వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు సదస్యం, మహాదాశీర్వచనం,డోపోత్సవము కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 8వతేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు రథోత్సవము పూర్ణాహుతి, చక్రతీర్థం, తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవంలో వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

# ధనవంతులు తినే తిండి పేదవారికి అందివ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.



ఏప్రిల్ 4 భూపాలపల్లి వుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లామొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని పర్లపల్లి గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షుడు ,ఆకినపల్లి రమేష్, అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చి అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నారు. మహిళలకు నిరుద్యోగులకు, రైతులకు, కూలీలకు, ఎన్నో పథకాలను తీసుకొచ్చి ఆదుకుంటున్న ఘనత రేవంత్ రెడ్డి కి దక్కింది అన్నారు. అలాగే మన నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన గౌరవనీయులు పెద్దలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలిచిన 15 నెలలు గడిచిన కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కొట్టాది. రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నారు.. రోజుకు 18 గంటలు కష్టపడుతూ ప్రజల శ్రేయస్సు అభివృద్ధిలో దూసుకుపోతున్న. మన రాష్ట్ర ప్రభుత్వం . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ స్థాయి గుర్తింపుతో వైద్య సిబ్బంది సంబరాలు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 04(వుదయం ప్రతినిధి) బ్రాహ్మణపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు జాతీయ స్థాయి గుర్తింపు లభించడంతో కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్య సిబ్బంది శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు బ్రాహ్మణ పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంను జాతీయ ఆరోగ్య వ్యవస్థలవనరుల కేంద్రం, జాతీయ హెల్త్ మిషన్ మినిస్ట్రీ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు జాతీయ నాణ్యత ప్రమాణాల సేర్టిఫికెట్ 89.98%తో గుర్తింపు ఇచ్చిన సందర్భంగా కాళేశ్వరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత వైద్యసిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్స్ హరిణి, రమ్య వైద్య సిబ్బంది నీరజ, సమ్మ,ఆడప రాజరమణయ్య, కీర్తి, స్వరూప, వెంకటేష్,తోపాటు పలువురు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 04(వుదయం ప్రతినిధి) మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరణపై ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు వచ్చిన ప్రతి దరఖాస్తును ఓబీఎంఎంఎస్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు.దరఖాస్తులు ఉచితంగా ఇవ్వాలని, విక్రయించొద్దని లబ్ధిదారులకు దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని సూచించారు. ఎవరైనా దరఖాస్తులకు డబ్బులు తీసుకుంటే పోలీసు కేసు నమోదుతో పాటు శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.దరఖాస్తు దారులు దళారులను నమ్మొద్దని ఏదేని సలహాలు, సూచనలు కొరకు ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాలను సంప్రదించాలని ఆయన తెలిపారు.యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు, ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించడానికి ఈ నెల 14వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు.ఈ పథకం సమాచారం వివరాలు లబ్ధిదారులకు తెలిసేలా అన్ని ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్క్ లు ద్వారా దరఖాస్తు చేయుటపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దరఖాస్తు చేసేందుకు వచ్చే ప్రజల పట్ల సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని ఏదేని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి 4,479 దరఖాస్తులు వచ్చాయని, ప్రజలకు తెలిసేలా గ్రామ, గ్రామాన విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. దరఖాస్తుకు జాతపరచాల్సిన ధృవీకరణ పత్రాల సమాచారంపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ పథకానికి ఎలాంటి ఆధార పత్రాలు అవసరమో వివరంగా తెలియ చేయాలని సూచించారు. పథకానికి అవసరమైన పత్రాలు జాప్యం చేయకుండా ఆయా శాఖల అధికారులు తక్షణమే జారీ చేయాలని, జాప్యం చేయొద్దని సూచించారు.అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. పథక సమాచారం ఇవ్వాలని, అవసరమైన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మండల, మున్సిపల్ స్థాయిలో విచారణ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ నరేష్, ఎస్సి, బిసి మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు సునీత, శైలజ, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు

## దిశా కమిటీ సభ్యులు ఎం.మోతీలాల్ నాయక్



వెల్దండ ఏప్రిల్ 4 (వు దయం ప్రతినిధి)దారిద్ర్య రేఖకు దిగువనున్న తెల్లకార్డు కలిగిన పేద,మధ్య తరగతి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ(దిశ) కమిటీ సభ్యులు ఎం.మోతీలాల్ నాయక్ అన్నారు.శుక్రవారం బండోనిపల్లి,చౌదర్ పల్లి గ్రామాలలో చౌకధర దుకాణం వద్ద ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వత్ రెడ్డి,సంజీవ్ యాదవ్,భూపతి రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ హైద్రాబాద్ మినహా అన్ని జిల్లాల్లో ప్రారంభమై రాష్ట్ర జనాభాలో 85%శాతం మంది పేద ప్రజలకు ప్రజా పంపిణీ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడం రాష్ట్ర ప్రజలు గర్వించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు.ప్రతి పేదోడు కడుపు నిండా తినాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో పేదలు, సంపన్నులు అనే తేడా లేకుండా అర్హులైన రైతులకు రుణమాఫీ,రైతు భరోసా రాష్ట్ర ప్రభుత్వం వర్తింప చేసిందని ఆయన పేర్కొన్నారు.
గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో దొడ్డు బియ్యం పంపిణీపై 10,665 కోట్లు ఖర్చుపెట్టిన ఫలితం శూన్యమైందని ఆయన ఆరోపించారు. గతంలో పౌర సరఫరా శాఖ ఉన్నతాధికారులు రేషన్ డీలర్లతో కుమ్మక్కై ఉదాసీనతగా వ్యవహరించడం వల్ల దొడ్డు బియ్యం దారితప్పి కోళ్ల ఫారాలు,బీర్ల కంపెనీలు,హోటళ్లకు చేరుతూ అక్రమాలకు అలవాటు కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతికి చరమగీతం పాడి ప్రజా పంపిణీ వ్యవస్థలో నూతన అధ్యాయంగా సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు.
ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పథకాన్ని రాష్ట్రంలో 17,263 రేషన్ దుకాణాలలో 2 లక్షల 91 వేల కుటుంబాలకు సన్నబియ్యం అందుతున్నాయని ఆయన తెలిపారు.
అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం అమలు పరుస్తున్నా సన్నబియ్యం పథకాన్ని ప్రతి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి,ఆలీ,నారాయణ నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,
మాజీ ఎంపిటిసి శంకరయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వప్న,జయమ్మ నాయకులు పర్వతాలు,జగన్,కొండల్,శ్రీశైలం,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి ఎస్ బి ఐ బ్యాంకు కి తాళం.!

**- బ్యాంకు ముందు బైఠాయించిన బాధితులు**

వరంగల్/ రాయపర్తి ఏప్రిల్ 4 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో ఎస్బిఐ బ్యాంకు ముందు బైఠాయించిన బాధితులు గత సంవత్సరం నవంబర్ 18 వ తేదీన మండలంలోని ఎస్బిఐ బ్యాంకులో అంతరాష్ట్ర ముఠా మహారాష్ట్ర యుపి కి చెందిన వారు భారీ చోరీకి పాల్పడ్డారు చోరీ జరిగిన ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంగా వివరిస్తూ బంగారం తాకట్టు పెట్టిన బాధితులకు స్పష్టమైన సమాధానం చెప్పకుండా అధికారులు కాలం వెల్లదీస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితులు మార్చి 5వ తేదీన బ్యాంకు ముందు ఆందోళన చేయగా బ్యాంకు మేనేజర్ రీజినల్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడారు. ఏప్రిల్ 4వ ఏదైనా రీజినల్ మేనేజర్ బ్యాంకు కి వస్తారు ఆరోజు రండి అని బాధితులకు మేనేజర్ నచ్చజెప్పి పంపించారు. బాధితులు శుక్రవారం బ్యాంకుకు చేరుకొని బాధితులు మేనేజర్ తో మాట్లాడారు. మేనేజర్ మళ్లీ ఏప్రిల్ 7వ తారీఖు రండి అని సమాధానం ఇవ్వగా బ్యాంకు కి తాళం వేసి బ్యాంకు ముందు బాదితులు బైఠాయించారు.

# డాక్టర్ వంశీకృష్ణ ని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి ఏప్రిల్ 4 (వు దయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆరోగ్యానికి గురై చికిత్స పొంది హైదరాబాదులోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్ లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా శుక్రవారం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి వెళ్లి ఎమ్మెల్యే వంశీకృష్ణను ప్రమర్శించారు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం కై భూమి పూజ,శంకుస్థాపన చేసిన డీజీపీ జితేందర్,



(గద్వాల ఏప్రిల్ 5 వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల కేంద్రంలో 2 కోట్ల 65 లక్షల వ్యయంతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మించుటకు భూమి పూజ చేసి శంకుస్థాపనచేయడం జరిగింది. ఈ సందర్భముగా డైరెక్టర్ ఆఫ్ పోలీస్ జనరల్ డా జితేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సైబర్ క్రైమ్ లను చేదించడంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు యంత్రాంగం ముందుదన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గద్వాల నియోజక వర్గం దరూరు మండలంలో త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం చేసి నేర చరిత్ర పెరుగకుండా పోలీస్ స్టేషన్ను అందుబాటులోకి తీసుకొస్తామని డీజీపీ అన్నారు. పోలీస్ స్టేషన్ లేని నూతన మండలాల్లో భవనాలను ఏర్పాటు చేసి ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండే విధంగా అందిస్తామన్నారు. గతంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎస్పీగా బాధ్యతలు చేపట్టానని. ఇక్కడ డిజిపి హోదాలో పోలీస్ స్టేషన్ కొరకై భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ ప్రాంత ప్రజలు సౌమ్యులు మంచివాళ్ళని శంభోదించారు .ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరూరు మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చెయ్యడం అభినందనీయం అని,ధరూర్ మండల ప్రజల 30 ఏళ్ల కల నెరవేర బోతుందని, పోలీస్ స్టేషన్ వెళ్లాలంటే డ్యాం దగ్గరికి వెళ్ళవలసిన పరిస్థితి ఉండేదని నేటితో ఆ సమస్యను పరిష్కరించడం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నిర్మాణంకు భూమి పూజ చేయడం జరిగిందని, త్వరలోనే ప్రజలకు అందుబాటులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు కావడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని గద్వాల టౌన్ లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, %ఖు% దొడ్డిలో ఒక పోలీస్ స్టేషన్ నిర్మాణం మరియు సర్కిల్ కార్యాలయాన్ని అప్ గ్రేడ్ చెయ్యడం గురించి ఎమ్మెల్యే డీజీపి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గురునాథ్ రెడ్డి, గద్వాల ఎం.ఎల్.ఏ,బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఏం.రమేష్, ఐపీఎస్., మల్టీ జోన్ -%××% ఐజిపి శ్రీ వి.సత్యనారాయణ, ఐపీఎస్, జోగులాంబ జోన్ -7, డి.ఐ.జి శ్రీ ఎల్. ఎస్. చౌహాన్, ఐపీఎస్, జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఈ ఈ వై.బి.శ్రీనివాస రావు, డిఎస్పీ, సి ఐ లు, ఎస్సైలు పాల్గొనడం జరిగింది.

# విగ్రహ నిర్మాణానికి 50వేల విరాళం అందజేత

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



వెల్దండ ఏప్రిల్ 4 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని గుండాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి గాను శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ అంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గుండాల యువజన సంఘం నాయకులకు 50 వేల రూపాయల విరాళం అందజేశారు సందర్భంగా గ్రామస్తులు యువకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో...యెన్నం శ్రీకాంత్ రెడ్డి,కొమ్ము కృష్ణ,కొమ్ము అంజయ్య,కొమ్ము శేఖర్, కొమ్ము పెద్దయ్య,కొమ్ము లక్షమయ్య, కొమ్ము శ్రీను,కొమ్ము అంజయ్య,దొడ్డి నరసింహ, పెరుమల్ల ఆంజనేయులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి ఎస్ బి ఐ బ్యాంకు కి తాళం.!

**- బ్యాంకు ముందు బైఠాయించిన బాధితులు**



వరంగల్/ రాయపర్తి ఏప్రిల్ 4 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో ఎస్బిఐ బ్యాంకు ముందు బైఠాయించిన బాధితులు గత సంవత్సరం నవంబర్ 18 వ తేదీన మండలంలోని ఎస్బిఐ బ్యాంకులో అంతరాష్ట్ర ముఠా మహారాష్ట్ర యుపి కి చెందిన వారు భారీ చోరీకి పాల్పడ్డారు చోరీ జరిగిన ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంగా వివరిస్తూ బంగారం తాకట్టు పెట్టిన బాధితులకు స్పష్టమైన సమాధానం చెప్పకుండా అధికారులు కాలం వెల్లదీస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితులు మార్చి 5వ తేదీన బ్యాంకు ముందు ఆందోళన చేయగా బ్యాంకు మేనేజర్ రీజినల్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడారు. ఏప్రిల్ 4వ ఏదైనా రీజినల్ మేనేజర్ బ్యాంకు కి వస్తారు ఆరోజు రండి అని బాధితులకు మేనేజర్ నచ్చజెప్పి పంపించారు. బాధితులు శుక్రవారం బ్యాంకుకు చేరుకొని బాధితులు మేనేజర్ తో మాట్లాడారు. మేనేజర్ మళ్లీ ఏప్రిల్ 7వ తారీఖు రండి అని సమాధానం ఇవ్వగా బ్యాంకు కి తాళం వేసి బ్యాంకు ముందు బాదితులు బైఠాయించారు.

# ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

**లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కో ఆర్డినేటర్ అనంతుల సతీష్**



కోదాడ టౌన్ ఏప్రిల్ 4(వుదయం) 2025 -26 విద్యా సంవత్సరానికి తెలంగాణ స్టేట్ ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు కోదాడ లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడెమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ శుక్ర వారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.తమ అకాడమీలో ల్యాండ్ సర్వేయర్(6నెలలు) ,బ్యూటిషన్ (6నెలలు), ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ టీచర్ ట్రైనింగ్(12నెలలు) ,యోగ కోర్స్ కోర్సులకు అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడ్మిషన్ల కి ఏప్రిల్ 9 చివరి తేదీ అని, మరిన్ని వివరాలకు లక్ష్యా డిస్టెన్స్ అకాడమీ నయానగర్ ,కోదాడ ,బ్రిలియంట్ స్కూల్ పక్కన ఫోన్ నంబర్లకు 9542107771 , 7981528312 సంప్రదించాలని కోరారు.

# గురుకుల పాఠశాలకు కామన్ పెల్లి విద్యార్థులు ఎంపిక



జన్నారం,ఏప్రిల్ 4(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కామన్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఎంపికయ్యారు.ఇటీవల ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాశారు.అందులో ఆరుగురు విద్యార్థులు టీ.సహస్ర,ఎల్.శ్రీసంజన,డి.దుర్గాభవాని,టీ.ఓంకార్,డి.రన్విత్,ఎల్.కార్తీక్ నాయక్ లు గురుకుల పాఠశాలలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీమల శ్రీనివాస్ తెలిపారు.ఎంపికైన విద్యార్థులను స్థానిక ఎంఈఓ విజయ్ కుమార్,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. రాజన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమల శ్రీనివాస్,ఉపాధ్యాయుడు షఫీక్,వాలంటరీ శిరీష, సిఆర్పి శేఖర్ అభినందించారు.

# 5 శాతం తగ్గింపుతో ఆస్తి పన్నులు చేయించుకోవచ్చు

ముథోల్, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): 2025-26 ఆర్థిక సంవత్సరపు ఆస్తి పన్నులలో ప్రభుత్వం ఐదు శాతం తగ్గింపుతో చేయించుకునే అవకాశం కల్పించిందని నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ శుక్రవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిడిఎంఏ హైదరాబాద్ ఆదేశాల మేరకు ఈనెల 1 తేదీ నుండి 30 తేదీ వరకు ఐదు శాతం తగ్గింపుతో ఆస్తి పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలన్నారు. ఇందుకోసం కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు.

# మహా సిమెంట్ వారి మహాస్కాలర్ మెరిటేరియస్ అవార్డ్స్

## మొత్తం 13 పాఠశాలలకు 2,34,000/ నగదు బహుమతి అందజేత



మేళ్లచెరువు/హుజూర్నగర్ మార్చి 4 (వుదయం ప్రతినిధి):స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మై హోమ్ ఇండస్ట్రీస్ అధినేత చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు గారి మహా స్కాలర్ మెరిటోరియస్ అవార్డ్స్ ప్రధానోత్సవం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సంస్థ ప్రెసిడెంట్ ప్రారంభించి,2024-25 వ విద్యా సంవత్సరంలో మేళ్లచెరువు చింతలపాలెం, మఠంపల్లి, కోదాడ మండలాలలో ఉన్న 10 ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు 3 కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో పదవ తరగతి చదువుతున్న ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలలో ఎంపికైనటువంటి 39 మంది విద్యార్థిని విద్యార్థులకు ఇట్టి అవార్డులను సంస్థ ప్రెసిడెంట్ వర్క్స్ మరియు యూనిట్ హెడ్ యన్. శ్రీనివాసరావు అందచేశారు. 2024-25 విద్యాసంవత్సరమునకు ప్రథమ,ద్వితీయ,తృతీయ అవార్డ్స్ కింద ప్రథమ స్థానం %=౦%. 8000, ద్వితీయ స్థానం Rs.6000, తృతీయ స్థానం %=౦%.4000 మరియు మెరిట్ అవార్డు సర్టిఫికెట్స్ అందజేశారు.మొత్తం 13 పాఠశాలకు .2,34,000/- నగదు బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా ప్లాంట్ హెడ్ అండ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ్రమ పరిసరాల ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలోచదువుతున్నటువంటి పేద విద్యార్థులకు ప్రోత్సహించడం కోసం గత పది సంవత్సరాల నుండి సంస్థ చైర్మన్ గారి పేరు మీద ఈ అవార్డ్స్ ఇవ్వటం జరుగుతుందని ఆయన అన్నారు.పాఠశాలలో తరగతి గదిలో సబ్జెక్ట్స్ బోధనలతో పాటు విద్యార్థినీ విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన మరియు మంచి ప్రవర్తనపై కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించాలని ఆయన సూచన చేశారు, అలాగే విద్యార్థులకు రామాయణ, భాగవతాలు మరియు బైబిల్, ఖురాన్ పట్ల అవగాహన కూడా పెంచాలని ఆయన అన్నారు, తల్లిదండ్రులు ఉద్దేశిస్తూ మాట్లాడుతూ పిల్లలు ఎక్కువకాలం మొబైల్ ఫోన్లో మునిగిపోతున్నారని అలా కాకుండా తల్లిదండ్రులు పిల్లలకు ఇళ్లల్లో చిన్న చిన్న పనులను చేసే అలవాటు చేయాలని తద్వారా వారి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా జీవించగలుగుతారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రవర్తన పై మోటివేషన్ శిక్షణా కార్యక్రమమును ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అవార్డులకు ఎంపిక చేయటంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు సంస్థకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం నందు సంస్థ సీనియర్ జనరల్ మేనేజర్ డాక్టర్ కె నాగేశ్వరావు, జనరల్ మేనేజర్ శ్రీరామ్ ఏజీఎం శ్రీనివాస్ మరియు సంస్థ ఉద్యోగులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# శాయంపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి సన్ ప్రీత్ సింగ్



శాయంపేట04 (వుదయం ప్రతినిధి) వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం పరకాల డివిజన్ పరిధిలోని శాయంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా శాయంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ సర్కిల్ సబ్ ఇన్స్‌స్పెక్టర్ అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ సిబ్బందిని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.
పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు, శాయంపేట సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ రావు, ఎస్. ఐ పరమేశ్వర్ పాల్గోన్నారు.

# పునరుద్ధరించిన కన్వేయర్ బెల్టు.

- కొనసాగుతున్న స్టీల్ వ్యర్థ పదార్థాల తొలగింపు.
- నిరంతరాయంగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలు, డి వాటరింగ్ ప్రక్రియ,
- ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి,



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 04 (వుదయం ప్రతినిధి)శుక్రవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి.సమీక్ష సమావేశం అనంతరం ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, మాట్లాడుతూ... సహాయక బృందాలు తమకు కేటాయించిన పనిని పూర్తి స్థాయిలో చేపడుతూ..సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.టన్నెల్ లోపల అత్యధికంగా పేరుకుపోయిన స్టీలు ను లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల 24 గంటల పాటు 5 ఎస్కావేటర్లు స్టీలు భాగాలను, ప్రమాద ప్రదేశంలో భారీగా ఉన్న రాళ్లను లోకో ట్రైన్ ప్లాట్ ఫామ్ పైకి తరలిస్తూ ,మట్టి తవ్వకాలు చేపడుతూ 100 మీటర్ల వరకు పునరుద్ధరించిన కన్వేయర్ బెల్టు ద్వారా మట్టి , బురదను,బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. . టన్నెల్ లోపల ఉన్న ఊట నీటిని నిరంతరం బయటకు పంపింగ్ చేస్తున్నట్లు తెలియ జేశారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులను కల్పిస్తూ, ఆహారం, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ సహాయక చర్యల పురోగతిపై ప్రతి రోజూ సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, నీటిపారుదల శాఖ డి ఈ శ్రీనివాసులు, , జి ఎస్ ఐ అధికారులు రాజ్ కుమార్, జె పి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి.!



వరంగల్/ రాయపర్తి ఏప్రిల్ 4 (వుదయం ప్రతినిధి) : సన్న బియ్యం ను లబ్దిదారులు దళారులకు అమ్మకోకుండా సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గబ్బెట బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని బుహన్ పల్లి , కాట్రపల్లి, పోతిరెడ్డి పల్లి, మొరిపిరాల, శివరాంపురం, సన్నూరు, ఉకల్, గట్టికల్ ,జగనాథపల్లి మైలారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మహోత్సవంలో ముఖ్య అతిథులుగా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు హాజరై అనంతరమైన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పేరు కూడా అదే స్థాయిలో గుర్తుండిపోతుందన్నారు. ఇప్పటి వరకు దొడ్డు బియ్యం అక్రమ మార్గంలో రాష్ట్రం దాటి దేశం దాటి పోతున్న నేపథ్యంలో ప్రభుత్వం అందించే బియ్యం పేదలకు కడుపు నింపాలని ఆలోచన తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లా రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని సాహసం ప్రజా ప్రభుత్వం చేస్తుందన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అక్రమాలు అవినీతి తావు లేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ ఎంపీడీవో జి కిషన్ నాయక్, ఎంపీ ఓ ప్రకాష్, ఆర్ ఐ చంద్రమోహన్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బీరం వెంకట్ రెడ్డి, భూక్యసమ్మయ్య, ఉల్లెంగల నరసయ్య, నంగునూరు అశోక్, ప్యాక్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి శ్రీధర్, భూపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కందుకూరి కృష్ణ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెదుపాక రాజు, సత్తూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదంపై బీజేపీ హర్షం



బెల్లంపల్లి, ఎప్రిల్4 (వుదయం ప్రతినిధి) కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద ముస్లింల మేలుకొరకు తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ ఆధ్వర్యంలో తాండూర్ మండల కేంద్రంలోని ఐబి సెంటర్లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి మాట్లాడుతూ వక్ఫ్ బిల్లు పార్లమెంట్ రాజ్యసభలో ఆమోదం పొందడం గొప్ప విషయం అని తద్వారా పేద ముస్లింలకు లాభం చేకూరుతుందని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు వికసిత్ భారత్ లక్ష్యంగానే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.వక్ఫ్ వద్ద సుమారుగా 9 లక్షల ఎకరాలకు పైగా భూములు ఉన్నాయని అవన్నీ కొంతమంది కబంధ హస్తముల కింద ఉన్నాయని అన్నారు. పేద ముస్లింలకు లబ్ధి చేకూర్చడమే ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లును కొన్ని రాజకీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని వారు పేద ముస్లింలను మోసం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్ సీనియర్ నాయకులు యంగార్ తుకారం రాచర్ల సురేష్,మండల ఉపాధ్యక్షులు సిద్ధం మల్లేష్,చోక్కాల నాగభూషణ్,నాయకులు తుపాకుల చంద్రయ్య,ఆవుల చందు,ధర్మరాజుల రమేష్,పుప్పాల మహేష్,ఆనంద్,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుంది,

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 04(వుదయం ప్రతినిధి) శుక్రవారం హైద్రాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నబియ్యం పంపిణీపై సమీక్ష జరిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ పి. అమరేందర్, పౌర సరఫరాల శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, %ా%. మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చెందిన వారు కూడా నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. సుమారు 13వేల కోట్ల రూపాయల భారం పడుతున్నప్పటికీ, పేద కుటుంబాల కోసం ఈ పథకాన్ని చేపట్టిందని అన్నారు. ఈ పథకం ద్వారా 'ఆహార భద్రత'ను ఆచరణాత్మక రూపంలో కల్పించినట్లు అయ్యిందని, రాష్ట్రంలోని సుమారు 80 నుండి 84 శాతం మంది నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్పష్టం చేశారు. దీని ఔన్నత్యాన్ని గుర్తిస్తూ, అన్ని జిల్లాలలో ప్రతీనెలా సజావుగా సన్న బియ్యం పంపిణీ జరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని, ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ ప్రక్రియ కొనసాగించాలని,సన్న బియ్యం పంపిణీ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా లో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించినట్లు, జిల్లాలోని 558 రేషన్ షాపులలో 2,43,107 రేషన్ కార్డులు ఉన్నాయని,వాటికి 4946.455 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయింపులు అయ్యాయని, ఆదివారం కల్లా వంద శాతం అన్ని రేషన్ షాపులలో స్టాక్ ఉండేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. రేషన్ షాపుల దగ్గర సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొనడం జరిగిందని , సన్న బియ్యం అందుకున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారని, మంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు.

# జై శ్రీరామ్ జండా ప్రతీ ఇంటిపై ఎగరవేద్దాం....... దేవరశెట్టి సత్యనారాయణ



కోదాడ రూరల్ ఏప్రిల్ 4(వుదయం)
కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఈనెల ఆరవ తేదీన జరగనున్న శ్రీరామనవమి వేడుకలలో భాగంగా శుక్రవారం బిజెపి నాయకులు దేవరశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో నాలుగో తేదీ నుండి ప్రతి ఇంటిపై జైశ్రీరామ్ జెండా ఎగరాలనే సంకల్పంతో గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి జండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామ హనుమాన్ భక్తులు తోడేటు ఉపేందర్ ఎడవల్లి సతీష్ కాసాని ఉపేందర్ బాలేబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిలువ ధ్యాన ప్రత్యేక ప్రార్థనలు

మధిర,ఏప్రిల్04(వుదయం ప్రతినిధి)మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో పరిశుద్ధ శిలువ మార్గం ఘనంగా నిర్వహించడం జరిగింది. బహిరంగ సిలువ మార్గం లో పాల్గొన్న శాంత కుమార్,శౌరి మధిర విచారణ ఫాదర్ లు.ఏసుక్రీస్తు శిలువలో పడిన శ్రమలు గుర్తు చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు కృష్ణాపురం ఆర్ సి.యం చర్చిలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా దీక్ష పరులు అధిక సంఖ్యలో పాల్గొని సిలువ మోసుకుంటూ 14 స్థలాలు ధ్యానం చేశారు ఈ సిలువ ధ్యాన కూడికలలో సంఘ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరిశుద్ధ శిలువ మార్గాన్ని ఘనంగా నిర్వహించారు.

## గోవిందరావుపేట మండలంలో పర్యటించిన మంత్రి సీతక్క

ములుగు, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): ములుగు జిల్లా గోకర్లపల్లి, చంద్రుతండా, లక్ష్మీపురం గ్రామాల్లో రాత్రి కురిసిన అకాల వర్షం, వడగళ్ళ వానతో నేలవాలిన పంటలను శుక్రవారం మంత్రి సీతక్క పరిశీలించి, రైతులను పరామర్శించారు. తక్షణమే పంటనష్టంపై సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నష్టపోయిన వరి, మిర్చి రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ శ్యామ్ ప్రసాద్

- గత మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపీనాథ్ నుండి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్యాం ప్రసాద్
- డాక్టర్ శ్యాం ప్రసాద్ ను పూల బొకే, శాలువాతో సన్మానించిన హాస్పటల్ సిబ్బంది, ఆశలు



ధర్మసాగర్, ఏప్రిల్ 04(వుదయం ప్రతినిధి) : ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ శ్యాం ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపినాథ్ కు పీజీ ఎంఎస్ జనరల్ సర్జన్ సీటు కేఎంసీ నందు రావడంతో శుక్రవారం రోజున వీధుల నుండీ రిలీవ్ కావడంతో డాక్టర్ శ్యాం ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ పీహెచ్సీ కొండపర్తి నుంచి డిప్యుటేషన్ పై పంపియడంతో విధులలో చేరారు. శుక్రవారం రోజున స్టాఫ్, ఆశలతో మీటింగ్ నిర్వహించిన అనంతరం పి హెచ్ సి సిబ్బంది ఘనముగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ను శాలువ, పుష్ప గుచ్చం తో వెల్కమ్ చెపుతూ పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. ఈ కార్యక్రమములో బానోత్ నెహ్రూ చంద్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్లు డా,, మహేందర్ డా,,రుచిత,డా,, శృతి, డా,, భారతి,డా,, అలేఖ్య,,డా,, కవిత, సూపర్వైజర్లు :రామ్మోహన్, సులోచన, ప్రసన్న , మెయిల్ అసిస్టెంట్లు, ఏ ఎన్ ఎమ్ లు, ఆశాలు పాల్గోన్నారు.

# ఘనంగా మాజీ కార్పొరేటర్ బాలయ్య జన్మదిన వేడుకలు



వరంగల్, ఏప్రిల్ 04(వుదయం జిల్లా ప్రతినిధి) : గ్రేటర్ వరంగల్ బీఆర్.ఎస్ పార్టీ 15 వ డివిజన్ మాజీ కార్పొరేటర్,తెలంగాణ ఉద్యమ నాయకుడు "ల్యాదల్ల బాలయ్య" జన్మదిన వేడుకలు గొర్రెకుంట అయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అయన స్నేహితులు, మిత్రులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ అనంతరం అయన మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్బంగా విచ్చేసిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదములు తెలియ జేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఈ రోజు నా పుట్టినరోజు అని గుర్తుపెట్టుకుని వచ్చి నాకు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులకు, స్నేహితులకు ఎప్పటికి రుణపడి ఉంటానని "బాలన్న" అన్నారు. ఈ పుట్టినరోజు వేడుక ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ వెంకట్ కందికట్ల, బొల్లం రామ్ కుమార్, జన్ను కుమారస్వామి(జెకేఎస్), శ్రీరాముల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీ 2025 ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఏప్రిల్04(వుదయం పతినిధి): ప్రెస్ క్లబ్ హైదరాబాద్ 2025 సంవత్సరపు నూతన డైరీ ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క తన క్యాంప్ కార్యాలయం లోశుక్రవారం నాడు విడుదల చేశారు.ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు ఎల్.వేణుగోపాలనాయుడు, ప్రధాన కార్యదర్శిఆర్.రవికాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు కె.శ్రీకాంత్రావు,సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్,కార్యవర్గ సభ్యులు బ్రహ్మండభేరి గోపరాజు,పి.బాపురావు,టి.శ్రీనివాస్ తదితరులు డైరీ ఆవిష్కరణలో పాల్గొన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందని భట్టి తెలిపారు.ప్రెస్ క్లబ్ కు స్థలాన్ని కేటాయించాలని అధ్యక్ష ,ప్రధానకార్యదర్శులు,పాలకమండలి ఉపముఖ్యమంత్రి ని కోరారు.

ప్రభుత్వంనుంచి ప్రెస్ క్లబ్ కు ముఖ్యంగా జర్నలిస్టులకు పూర్తి సహాయసహకారాలు అందిస్తామని భట్టి హామీనిచ్చారు.సామాజిగూడా లోని ప్రెస్ క్లబ్ కు ప్రస్తుత స్థలం కేటాయింపు కోసం ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ పాలకమండలి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి పూల మొక్కను బహూకరించి శాలువాతో సత్కరించారు.

# ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి
- పెట్టుబడులు, పరిశ్రమల రాకతో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు
- యువతకు ఉద్యోగ అవకాశాలకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అభినందనలు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హనుమకొండ, ఏప్రిల్ 04(వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశలవారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాల కల్పన కు మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళా ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే లు, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.



నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 50 కి పైగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీని దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో నెలకొల్పిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావనతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినట్లయితే తద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాదులో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ముందుకెళ్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమంది కి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కానున్న. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ని పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. గ్రూప్ 1 పరీక్షలను తమ ప్రభుత్వం త్వరలోనే గ్రూప్ 1 అధికారులు బాధ్యతలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. వివిధ గ్రూప్స్ పరీక్షల నిర్వహించి 57వేల మందికి ఉద్యోగాలను కల్పించినట్లు చెప్పారు మెగా జాబ్ మేళా నిర్వహించి వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మెగా జాబ్ మేళా కు పెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల ను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు లోను ఉద్యోగ, ఉపాధి అవకాశాల ను కల్పిస్తామన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేవిధంగా కృషి చేస్తామన్నారు. రాబోయే నాలుగేళ్ల లోనూ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాల కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళా లో వివిధ కంపెనీలు ఐదు వేలకు పైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ భూపాలపల్లి లోను ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళా ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా లో పాల్గొన్న వివిధ కంపెనీలు అర్హతలను బట్టి ఇంటర్వ్యూలలో ఆఫర్ లెటర్లను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద తదితరుల చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఐనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## పీ సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేత



జన్నారం,ఏప్రిల్ 4(వుదయం విలేకరి) పీ సీ ఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ మందిర్ కు 50 కేజీ ల బియ్యం అందజేసారు.రానున్న శ్రీరామ నవమి సందర్బంగా జన్నారం గ్రామములోని ఆంజనేయ స్వామి ఆలయం కు పీ సీ ఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున 50 కేజీల బియ్యాన్ని ఆలయ కమిటీ సభ్యుల కు అందజేశారు.ఈ కార్యక్రమంలో పౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్, పౌండేషన్ సభ్యులు,పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, బినవేని గంగన్న యాదవ్, ప్రశాంత్,బొంతల లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు తనుగుల చిన్నాగౌడ్, రాసామల్ల పాపాగౌడ్,శ్రీనివాస్ గౌడ్,జిలకర గంగన్న,స్వామి గౌడ్, రమేష్ గౌడ్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొమరం భీమ్ విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే

### తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం





దమ్మపేట, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలంమందలపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మరియు కొమరం భీమ్ విగ్రహాలను ఆవిష్కరించిన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ సందర్బంగా విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు ముగిసిన తరువాత ఇంటికి వెళ్లి చదువుపై అలసత్వం వహించకుండా ఇంటివద్ద చదువుతూనే వృత్తి విద్యాకోర్స్ లకు సంబంధించిన సమ్మర్ క్యాంపులు వినియోగించుకోవాలన్నారు. అలాగే సరదా కోసం చెరువులు కుంటలవైపు వెళ్లి ఈత రాక ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దన్నారు తల్లిదండ్రులు కూడా వేసవి సెలవులలో పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు అనంతరం ఇదే పాఠశాలలో గత నెల ఆకస్మిక సందర్శనలో భాగంగా విద్యార్థులకు తాగునీటి సమస్యను తెలుసుకున్న సందర్భంలో వెంటనే బోర్ మోటార్ మంజూరు మంచినీటి సమస్య లేకుండా చేస్తానని చెప్పారు చెప్పిన మాటకు కట్టుబడుతూ ఈ రోజు నూతన మోటార్ ను స్విచ్చాన్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ , ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు , వైస్ ప్రిన్సిపాల్ పి విశ్వనాథ్ కుమార్ , పి ఈటీ గోపాల్, ఉషారాణి , శ్రీనివాసరావు ,మండల నాయకులు పర్వతనేని ప్రసాద్ , చిన్నశెట్టి యుగంధర్ , ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ,సాయిల నర్సి ,

పగడాల రాంబాబు , సుఘసాని శ్రీధర్, గ్రామశాఖ అధ్యక్షులు సిర్నెని వెంకయ్య , షాకీర్ పాషా,, చీకటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు...

## దరూరు ప్రజల ముప్పయ్ సంవత్సరాల కల నెరవేరెంది.



(గద్వాల ఏప్రిల్ 5 వుదయం ప్రతినిధి )జోగులాంబ గద్వాల జిల్లా దరూరు మండల కేంద్రములో శుక్రవారము లితెలంగాణ రాష్ట్ర డిప్యూటీ జనరల్ అఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్‌లి నూతన పోలీసు స్టేషన్ నిర్మాణమునకై భూమి పూజ చేసి శంకుస్థాపన చేయడం జరిగింది, డిజీపికి లిసివిఆర్ న్యూస్ రిపోర్టర్ యంటి విల్సన్‌లి ధన్యవాదాలు తెలియజేశారు. దరూరు ప్రజల ముప్పయ్ సంవస్సరాల కల నెరవేరిందని, ప్రజలకు ఏమైనా సమస్యలు వస్తే పోలీసులకు కాంప్లెంట్ చేయాలంటే ఇటు డ్యామ్ పోలీస్ స్టేషన్ వెళ్లాలంటే పన్నెండు కిలోమీట్లర్ల దూరము వెళ్ళవలసి వచ్చేదని, ఇటు వైపు గద్వాలకు వెళ్లాలంటే పది కిలోమీటర్ల దూరం వెళ్ళవలసి వచ్చేదని నేటితో దరూరు ప్రజల కల నెరవేరిందని డిజిపి గారికి ధన్యవాదములు తెలియజేశారు.

## ఫార్మాసిటీ రైతుల భూములపైకి వెళ్లొద్దు

### -రైతు పోరాటాలకు సీపీఐ(ఎం) మద్దతు

రంగారెడ్డి జిల్లా ఏప్రిల్04(వుదయం ప్రతినిధి ): యాచారం మండలంలోని మేడిపల్లి తదితర గ్రామాల్లోని దాదాపు 800 మంది రైతులు 2000 ఎకరాల భూములను ఫార్మాసిటీకి ఇవ్వబోమని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కోర్టు కూడా రైతులకు అనుకూలంగానే తీర్పునిచ్చింది. అయినా నిన్న వందలాది మంది పోలీసులు, రెవెన్యూ అధికారులు ఈ భూముల్లోకి ప్రవేశించి బలవంతంగా కంచె వేసి, అడ్డుకున్న రైతులను అరెస్టు చేస్తున్నారు. దీన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. హౌరైతులు చేస్తున్న పోరాటాలకు హౌసీపీఐ(ఎం) మద్దతునిస్తున్నది.ఫార్మాసిటీ కోసం భూమి కోల్పోయిన రైతులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. హౌరైతుల సమస్యలు పరిష్కరించకుండా, రైతులతో హౌచర్చించలేదు. కోట్ల రూపాయలు విలువ చేసే ఈ భూములకు ఎకరాకు కేవలం రు. 8లక్షల నుండి 16 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నది. ఈ భూములన్ని రైతుల నుంచి లాక్కుని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే పనికి పూనుకున్నది. ఎకరాకు 120 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని నమ్మించి కేవలం పట్టాలిచ్చి, నేటికీ స్థలాలు చూపించలేదు. పరిహారం పెంచాలని, ఇంటి స్థలాలు వెంటనే చూపాలని బాధితులు ఆందోళనలు చేస్తున్నారు. ఫార్మాసిటీని రద్దుచేసి, సేకరించిన భూములను కూడా తిరిగి రైతులకే ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీనిచ్చారు. కానీ ఇప్పుడు ఆ భూములను మళ్ళీ లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. అయినా ఇట్టి భూములను గుంజుకోవడానికి రికార్డుల్లో రైతుల పేర్లు లేకుండా చేసి, వారికి ఎలాంటి రాయితీలు రాకుండా, వారి భూములను అమ్ముకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నది. రైతుల పట్ల ప్రభుత్వం ఇదే పద్ధతిలో నియంతృత్వ ధోరణికి పూనుకుంటే హౌరైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నది.

## మహిళలు అభివృద్ధి బాటలో పయనించాలి:డాక్టర్ ఉమా శ్రీ



జన్నారం,ఏప్రిల్ 4(వుదయం విలేకరి) మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని మహిళా సాధికారత హబ్ జెండర్ స్పెషలిస్ట్ విజయ, ఫైనాన్స్ లిటరసీ లిప్సిక,ప్రభుత్వ వైద్యురాలు ఉమా శ్రీ కోరారు.శుక్రవారం జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.బేటీ బచావో-బేటీ పడావో,లింగ సమానత్వం,బాల్యవివాహాల నిరోధక చట్టం, తదితర అంశాలపై వివరించారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



బెల్లంపల్లి, ఏప్రిల్ 04 (వుదయం ప్రతినిధి) ఎన్నికల హామీలో బాగంగా ప్రజలకు ఇచ్చిన మాటప్రకారం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను దశలవారిగా అందేలా చూస్తామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. తాండూరు మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రభుత్వ పతకాలకు ఎంపికైన గోపాల్ నగర్ లో ఇందిరమ్మ లబ్దిదారు రాదండి గుణ ఇంటికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో పేదవర్గాల సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటిని నేరవేరుస్తామని అన్నారు. అంతకు ముందు తహశీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీఓ శ్రీనివాస్, కార్యదర్శి వసంత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా మాజీ జెడ్పిటిసీ బాణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ శంకర్, గజ్జెల నారాయణ, గోవర్ధర్, రాంమోహన్, సాయి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడమే కళాశాల లక్ష్యం

### కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డా.నీలా సత్యనారాయణ



కోదాడ టౌన్ ఏప్రిల్ 4(వుదయం)గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన సాంకేతిక విద్యను అందించటమే కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు,ద్వితీయ సంవత్సర విద్యార్థినిలు స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు. కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అని రెండు దశాబ్దాల నుండి వందలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.

ఈ కార్యక్రమం లో హెచ్ ఓడీ లు ఎన్ రమేష్,నరేష్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, శివాజీ, ఎజాజ్ అధ్యాపకులు , విద్యార్థినులు, పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పండుగ సందర్భంగా పారిశుద్ధ్య పనులు...

### పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్ టి మోహన్

మెట్ పల్లి ఏప్రిల్ 03 (వుదయం విలేఖరి) ఆదివారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఎస్సారెస్పీ క్యాంపులో



గల శ్రీ కోదండ రామాలయంలోపల బయట పరిసరాల్లో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ టీ మోహన్, శుక్రవారం పర్యవేక్షించారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ పౌడర్ చల్లారని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు పట్టణంలో గల మిగతా ఆలయాల్లోనూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ వీ నరేష్ పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు

# కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి

## కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



కోదాడ టౌన్ ఏప్రిల్ 4(వుదయం) కోదాడ కె ఆర్ ఆర్ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం (స్పోర్ట్స్ డే) నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొండపల్లి రాఘవమ్మ రంగారావు కోదాడ ప్రాంత విద్యాభివృద్ధి కోసం 55 ఎకరాలు దానం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. వారి ఆశయం కలలు నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతామని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే కొత్త పీజీ కోర్సులు మంజూరు చేయడంతో పాటు కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు.కళాశాల విద్యార్థులను చూస్తుంటే ఆర్కిటెక్ ఇంజనీర్ గా చదివిన రోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్తో పెడదారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని వాటి నుంచి బయటపడి మంచి పుస్తకాలను చదివి గొప్పగా రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవ అలవర్చుకోవాలన్నారు. కళాశాలకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్స్ డాక్టర్ అందే సత్యం, అరవపల్లి శంకర్, మంత్రి ప్రగడ శ్రీధర్, రిటైర్డ్ టీచర్ ఎం రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, వైస్ చైర్మన్.. అధ్యాపక బృందం బి. సైదిరెడ్డి, డాక్టర్ నిర్మల కుమారి, శ్రీలత,

నాగిరెడ్డి, ఫ్రాన్సిస్ యాకోబ్, వి.వి.రెడ్డి, జి సైదులు, ఎస్ఎం రఫీ, పల్లపాటి సైదులు, టి. రాజు,కే సైదులు, ఆకుల రాజు, సైదమ్మ, సుమలత, జి ఎల్ ఎన్ రెడ్డి, విజయకర్ మల్లయ్య, శ్రీలక్ష్మి, సూపరిండెంట్ యాదమ్మ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్









అలంపూర్ ఏప్రిల్ 4(వుదయం ప్రతినిధి)జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు సౌకర్యవంతంగా,పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అలంపూర్ లోని జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలంపూర్ పరిధిలోని పలు ముఖ్య ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు ఆధునిక సౌకర్యాలతో పాటు, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానానికి దిశానిర్దేశకంగా ఏర్పాటు చేసిన బోర్డులను ఇటిక్యాల క్రాస్ రోడ్, మనోపాడ్, అలంపూర్ క్రాస్ రోడ్, అలంపూర్ ఫ్లైఓవర్ వద్ద పరిశీలించారు. ఈ బోర్డులను మరింత ఆకర్షణీయంగా, సృజనాత్మకం గా పునఃరూపకల్పన చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి ఎర్రవల్లి, ఎర్రవల్లి నుంచి అలంపూర్ జాతీయ రహదారి మార్గంలో కీలక ప్రదేశాల్లో దిశానిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ ప్రదేశాల్లో ఆకర్షణీయంగా ల్యాండ్ స్కేపింగ్ చేయడంతో పాటు, దేవస్థానం చరిత్రను ప్రతిబింబించే విధంగా ఉండాలని, స్పష్టమైన పెద్ద అక్షరాలతో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. రహదారి మార్గాన్ని భక్తులకు ప్రత్యేక అనుభూతిని కలిగించేలా తీర్చిదిద్దాలన్నారు. అలంపూర్ క్రాస్ రోడ్ వద్ద అండర్పాస్ ఫ్లైఓవర్ను పరిశీలించి, ఆలయ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే చిత్రలేఖనాలు, పెయింటింగ్ పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ఇతర సదుపాయాలు కల్పించేందుకు అక్కడే ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని పరిశీలించారు. రహదారి పక్కన అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు. భవిష్యత్తులో ఈ స్థలాన్ని పర్యాటక సమాచారం కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు ప్లాంటేషన్, పారిశుద్ధ్య,పబ్లిక్ టాయిలెట్లు వంటి సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని సూచించారు. అలంపూర్ రైల్వే గేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆలయ ఆర్చ్ను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాపనాశి ఆలయాన్ని సందర్శించి పూజ నిర్వహించారు. ఆలయ పరిసరాలను ఆకర్షణీయంగా అభివృద్ధి చేసి, ప్రధాన కూడలిలో దిశానిర్దేశక బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. సంగమేశ్వర ఆలయాన్ని సందర్శించి, పచ్చదనం పెంపుదల, పారిశుధ్యానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ఆలయానికి వెళ్లే రహదారి అభివృద్ధి చేయడంతో పాటు, పచ్చదన సంరక్షణ కోసం నీటి సరఫరా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ఏర్పాట్లకు అనుకూలంగా ఉండే స్థలాన్ని పరిశీలించారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం ప్రవేశద్వారాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పార్కింగ్ ప్రదేశాన్ని చక్కగా నిర్వహించి క్రమంగా శుభ్రపరచాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాసరావు, దేవాలయ చైర్మన్ నాగేశ్వర్, దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, ఆర్కిటెక్టు సూర్య నారాయణ మూర్తి, శ్రీ లేఖ,కేంద్ర పురావస్తు శాఖ అధికారి రోహిణి పాండే,ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్ కుమార్, డిపిఓ నాగేంద్రం, తహసీల్దార్లు ప్రభాకర్,మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు,ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఈ.ఈ.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణానికి వెలుతున్న భక్తులకు అల్పాహారాన్ని అందించిన దమ్మపేట వాసవి క్లబ్ సభ్యులు



దమ్మపేట, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో ఆంధ్ర ప్రాంతంలోని వివిధ గ్రామాల నుండి భద్రాచలం సీతారాముల కల్యాణానికి వెళుతున్న భక్తులకు అల్పాహారాన్ని దమ్మపేట వాసవి క్లబ్ మరియు దమ్మపేట ఆర్యవైశ్య సభ్యులు భక్తులకు అందించడం జరిగింది . ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, దమ్మపేట ఆర్యవైశ్య టౌన్ ప్రెసిడెంట్ దార ప్రసాద్, (డి పి ) మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేయుచున్న భక్తులకు దమ్మపేట వాసవి క్లబ్ మరియు దమ్మపేట ఆర్యవైశ్య సంఘం తరపున అల్పాహారాన్ని భక్తులకు అందించడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందదాయకమని దమ్మపేట వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులను వారు అభినందించారు అదేవిధంగా రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజల మన్ననలు పొందటమే కాకుండా ప్రజలకు మరింత చేరువటం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు దొడ్డ వినోద్, చారుగుళ్ల ప్రదీప్, మండవల్లి సురేష్, పోసి, తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమం

## రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 04(వుదయం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కొండపర్తి పద్మకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1 నుండి పిడిఎస్ లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం మరియు మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి సన్నబియ్యం వినియోగాన్ని పెంచడానికి మరియు దొడ్డు బియ్యం రీ సైక్లింగ్ ను అరికట్టడానికి చౌక దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయినా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో రేషన్ డీలర్లు బాగస్వాములని, ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలని, మీ సమస్యలను సానుకూలంగా పరిష్కారిస్తామని, లబ్ధిదారులకు క్రమం తప్పకుండా సన్న బియ్యం ఇవ్వాలని సూచించారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు సన్నరకం ధాన్యానికి 2 వేల కోట్ల రూపాయలు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రతి వ్యక్తికి 6 కిలోలు చొప్పున పంపిణీ చేస్తున్నామని నలుగురున్న కుటుంబానికి నెలకు దాదాపు 1400 రూపాయలు ఆదా జరుగుతున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 41,045 మంది కార్డుదారులున్నారని ఈ పథకం అమలుతో 1,17,069 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15 రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాబితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. నిలువ నీడలేని నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఈ నెల 14 చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అయి నప్పటికి ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐయితా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, పౌర సరఫరాల డిఎం రాములు, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, కాటారం డివిజన్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# జూలెకల్ గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమంను ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్



ఆలంపూర్ ఏప్రిల్ 4(వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలంలోని జులకల్ గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమంను ఆలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదోడ్డి దొడ్డెప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్,ఆర్ డి ఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి, కిసాన్ జిల్లా అధ్యక్షుడు ఏనుమూల నాగరాజు, వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బంగారు రామ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా పేదలకు కడుపు నింపాలని ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయం చాలా సంతోషకరం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జయశంకరయ్య, టీచర్ సామేలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పౌరుసరఫరాల మంత్రికి ఘన స్వాగతం పలికిన కిరణ్ రాయల్.



తిరుపతి ఏప్రిల్ 4(వుదయం ప్రతినిధి) మూడు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి చేరుకున్న రాష్ట్ర పౌరుసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్కు ఘనస్వాగతం లభించింది. తిరుపతి విమానాశ్రయం లో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్, పార్టీ శ్రేణులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగత పలికారు.. ఈ సందర్భంగా పలు అంశాలపై కాసేపు ముచ్చటించారు.

## 6న ఇంటిపై జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలి

నర్సాపూర్, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): స్వర్గీయ, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలను మెదక్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బీజేపీ పార్టీ కార్యాలయంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 6న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ కార్యకర్తలు తమ ఇంటిపై జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని సూచించారు.

## సిద్దిపేట జిల్లా ఫ్లెక్స్ ప్రింటర్స్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

గజ్వేల్, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ లో ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ జిల్లా సభ్యులు అందరూ కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫ్లెక్సీ ముడి సరుకుల ధరలు అధికంగా పెరగడంకు నిరసనగా బైక్ ర్యాలీ చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు బుక్క సంతోష్, ప్రధాన కార్యదర్శి నందాల శ్రీకాంత్, క్యాషియర్ పోగుల అనిల్ శుక్రవారం తెలిపారు. వివిధ మండలాల నుంచి ఫ్లెక్సీ షాపుల యజమానులు, వర్కర్స్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నమూనా పనులను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప



అలంపూర్ ఏప్రిల్ 4 (వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి మండలానికి ఒక నమూనా ఇంటి నిర్మాణాన్ని చేపట్టనుంది. ఈ సందర్భంగా అయిజ పట్టణంలోఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో ఇందిరమ్మ ఇంటి మోడల్ నిర్మాణాన్ని శుక్రవారం ఉదయం అధికారుల సమక్షంలో అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప భూమి పూజ చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ నరేందర్, హౌసింగ్ పీడీ కాశపతి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రీధర్ ,మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు ,రాజు నారాయణ బీసీ నాయకులు బసవరాజు, అధికార ప్రతినిధి మైనర్ బాబు, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోండి

## ఎంపిడిఓ శ్రీనివాస్



బెల్లంపల్లి, ఎప్రిల్04 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు స్వీకరించడానికి తాండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ (ఇ డబ్ల్యూఎస్ ) కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ లో https://tgobmms.cgg.gov.in లో దరఖాస్తు చేసుకొని, హార్డు కాపీలను ప్రజా పరిషషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలని ఇప్పటి వరకు 340 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

తాజా ఆదాయ ధృవీకరణ పత్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం, ఉండాలని సూచించారు. రవాణా వాహనాల యూనిట్ల కు దరఖాస్తు చేసుకునేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ రంగ యూనిట్లకు దరఖాస్తు చేసుకునే వారు పట్టా పాసు పుస్తకం, వికలాంగులైతే సదరన్? ధృవీకరణ పత్రాలు అదనంగా జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు కాగా వ్యవసాయ యూనిట్లు స్థాపించుకునే వారికి 60 ఏళ్ల వరకు అవకాశం ఉందని తెలిపారు. రూ.50 వేలలోపు యూనిట్లకు వంద శాతం, లక్ష లోపు యూనిట్లకు 90 శాతం, రెండు లక్షల లోపు యూనిట్లకు ఎనబై శాతం, నాలుగు లక్షల లోపు యూనిట్లకు 70 శాతం సబ్సిడీ అందజేస్తారని పేర్కొన్నారు.

యూనిట్ వ్యయంలో సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణంగా మంజూరు చేస్తారన్నారు. ఆసక్తి ఉన్న వారు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ లకు ఘన సన్మానం




జన్నారం, ఏప్రిల్ 4(వుదయం విలేకరి) పదోన్నతి పొంది బదిలీపై వెళుతున్న కానిస్టేబుల్ లను జన్నారం ఎస్సై రాజవర్ధన్ శుక్రవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించారు.జన్నారం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్స్ గా పనిచేసి హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతితో బదిలీపై వెళ్తున్న భాస్కర్, పి.సురేష్ లను ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పోలీస్ శాఖకు వారిద్దరూ మంచి సేవలు అందించారని,మంచి సేవలతో పదోన్నతులు లభిస్తాయని ఎస్ ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

సిద్దిపేట, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం అని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ లో రిమ్మనగూడ గ్రామానికి చెందిన శివలింగం గౌడ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ 28000 రూపాయల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యమని, నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ రంగు పూలతో కనువిందు

దుబ్బాక, ఏప్రిల్04(వుదయం ప్రతినిధి): ఆకాశం లేత నీలం రంగులో మెరిసిపోతోంది. అక్కడక్కడ తెల్లటి మేఘాలు తేలియాడుతున్నాయి. నేలపై రాలిన లేత గులాబీ రంగు పూలతో వీధి చాలా అందంగా ఉంది. ఈ సమ్మోహన దృశ్యం సిద్ధిపేట జిల్లా నంగునూర్ మండలం గట్లమల్యాల గ్రామంలో చోటు చేసుకుంది. నాడు కేసీఆర్ ప్రభుత్వంలో నాటిన మొక్క నేడు వృక్షంగా మారి గులాబి రంగు పువ్వులతో ఒక ప్రత్యేకమైన అందాన్ని ఇస్తుంది. ఒక పెద్ద చెట్టు గులాబీ రంగు పూలతో పూర్తిగా నిండిపోయి అందరినీ ఆకర్షిస్తోంది.

# బిజినెస్







## ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్

### నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు..!

భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు ప్రకటించిన వేళ. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గడిచిన సెషన్‌తో పోలిస్తే గురువారం నష్టాలను చవిచూస్తున్నాయి. ఈ రోజు ఉదయం 9 గంటల 36 నిముషాలకు నిఫ్టీ 54 పాయింట్లు తగ్గి 23,277కు చేరింది. సెన్సెక్స్ 253 పాయింట్లు దిగజారి 76,356 వద్ద ట్రేడవుతోంది.

అమెరికా డాలర్ ఇండెక్స్ 103.05 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 73.26 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.06 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 0.67 శాతం లాభపడింది. నాస్‌డాక్ 0.87 శాతం ఎగబాకింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల బాంబు పేల్చారు. అనుకున్నట్లుగా విదేశీ ఉత్పత్తులపై భారీగా సుంకాలు పెంచారు. భారతదేశ ఉత్పత్తులపై 26 శాతం టారిఫ్ వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. వియత్నాం ఉత్పత్తులపై 46 శాతం, చైనాపై 34 శాతం, యూరోపియన్ యూనియన్ (ఈయూ) పై 20 శాతం, స్విట్జర్లాండ్‌పై 31, తైవాన్‌పై 32, జపాన్‌పై 24, యూకేపై 10 శాతం సుంకాలను ఖరారు చేశారు. అన్ని దేశాల నుంచి దిగుమతి అయ్యే అటోమొబైల్స్‌పై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తేల్చిచెప్పారు. ఏప్రిల్ 2వ తేదీని 'విముక్తి దినం'గా ట్రంప్ ప్రకటించారు. ఇదిలాఉండగా, మార్చిలో పుంజుకున్న తయారీ రంగ గణాంకాలు సానుకూల సెంటిమెంటుకు దోహదపడినట్లు నిపుణులు తెలియజేస్తున్నారు.

## రతన్ టాటా వీలునామాలో సంచలన విషయాలు..



రతన్ టాటా 9 అక్టోబర్ 2024న 86 సంవత్సరాల వయసులో మరణించారు. తన వీలునామాలో రూ. 10,000 కోట్ల విలువైన తన ఆస్తిలో ఎక్కువ భాగాన్ని పేదలు, పేదలకు సహాయం చేయడానికి ఒక NGO కి విరాళంగా ఇచ్చారు. కానీ దీనితో పాటు, అతను తన సేవకులు, ఉద్యోగులు, పెంపుడు కుక్క టిటో సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశాడు. రతన్ టాటా తన చిరకాల వంటవాడు రాజన్ షాకు రూ.1 కోటి బహుమతిగా ఇచ్చారు. అలాగే, రూ.51 లక్షల రుణాన్ని కూడా మాఫీ చేశారు. రాజన్ షాకు తన జర్మన్ షెపర్డ్ కుక్క టిటోను జీవితాంతం చూసుకునే బాధ్యతను అప్పగించాడు రతన్ టాటా. దీనికోసం రూ.12 లక్షలు విడిగా ఇచ్చారు. దీనిలో అతను ప్రతి త్రైమాసికంలో రూ.30,000 పొందుతాడు. రతన్ టాటా తన దయగల స్వభావానికి ప్రసిద్ధి చెందారు. అతను తన డ్రైవర్ రాజు లియోన్ కు రూ.1.5 లక్షలు, రూ.18 లక్షల రుణాలను మాఫీ చేశాడు. తన ఇంట్లో పనిచేసే కార్ క్లీనర్లు, ప్యూన్లు వంటి సేవకులకు రూ.15 లక్షలు పంపిణీ చేయాలని కూడా రతన్ టాటా తన వీలునామాతో పేర్కొన్నారు. ఇది అతని సర్వీస్ సంవత్సరాల ప్రకారం అందించబడుతుంది. రతన్ టాటా బ్రాండ్ దుస్తులైన డాక్స్, పోలో, బ్రూక్స్ బ్రదర్స్, బ్రియోని సూట్లు, హెర్మ్స్ టైలను పేదలకు పంపిణీ చేయడానికి NGO లకు ఇవ్వనున్నారు. ఆయన సన్నిహితుడు శంతను నాయుడు ఎంబీఏలో కోటి రూపాయల రుణం మాఫీ అయింది. పొరుగువాడు జేక్ మలైట్ రూ.23.7 లక్షల రుణాన్ని కూడా మాఫీ చేశారు. ఈ వీలునామాను అమలు చేసినందుకు టాటా ట్రస్ట్ ట్రస్టీ డారియస్ ఖంబట్టా, ఇతరులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల బహుమతి లభిస్తుంది. అతని సవతి సోదరీమణులు షిరిన్, డయానాలకు అతని ఆస్తిలో మూడింట ఒక వంతు లభిస్తుంది. టాటా మోటార్స్ 2025 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 9,33,166 వాహనాలను విక్రయించింది.

ఇది FY24లో ఉన్న 9,69,340 కంటే 4 శాతం తక్కువ. ఇందులో దేశంలో 9,12,155 వాహనాలు అమ్ముడయ్యాయి (4% తక్కువ). అలాగే విదేశాలలో 21,011 వాహనాలు అమ్ముడయ్యాయి (3% ఎక్కువ). ప్రయాణీకుల వాహనాల అమ్మకాలు 5,56,263 (3%) తగ్గుదల, వాణిజ్య వాహనాల అమ్మకాలు 3,76,903 (5%) తగ్గుదల ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.




## మూడేండ్ల రూ.1300 కోట్ల పెట్టుబడులు

సికె బిర్లా గ్రూప్‌లో భాగమైన నిర్మాణ రంగ మెటీరియల్స్ సొల్యూషన్స్ విభాగం బిర్లానూ లిమిటెడ్ వచ్చే మూడేండ్లలో రూ.1300 కోట్ల పెట్టుబడుల వ్యయం చేయనున్నట్లు వెల్లడించింది. గురువారం హైదరాబాద్‌లో బిర్లానూ సీఈఓ అక్షత్ సేత్ మీడియాతో మాట్లాడుతూ.. అదే సమయంలో కంపెనీ ఆదాయాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సంస్థను బిలియన్ డాలర్లకు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. పైపులు, నిర్మాణ రంగంలో ఉపయోగించే రసాయనాల వ్యాపార విభాగాలు కీలక వృద్ధిని సాధించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. అంతర్జాతీయ ఇంటీరియర్స్ బ్రాండ్ పారాడోర్ వ్యాపారం కూడా వచ్చే మూడు, నాలుగేళ్లలో రెట్టింపు కాగలదన్నారు. అర్జెంటినా, జర్మనీ సహా భారత్‌లో మొత్తంగా 32 తయారీ యూనిట్లను కలిగి ఉన్నామన్నారు. ఆ కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ విజరు లహోటి మాట్లాడుతూ.. తమ కంపెనీ 1946లో హెచ్‌ఐఎల్ లిమిటెడ్ పేరుతో తొలి తయారీ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పిన విషయాన్ని గుర్తు చేశారు. హెచ్‌ఐఎల్ లిమిటెడ్‌ను ఇటీవలే బిర్లానూ లిమిటెడ్‌గా మార్చామని వెల్లడించారు. తమ వ్యాపారంలో తెలుగు రాష్ట్రాలు కీలక వాటాను కలిగి ఉన్నాయన్నారు. ఇక్కడ ఏఏసీ బ్లాక్స్, పానెల్స్, బోర్డ్సు అమ్మకాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. పైపుల రంగంలో ప్రతీ ఏడాది 70 శాతం వృద్ధిని సాధిస్తున్నామన్నారు.

## స్వల్పంగా పెరిగిన బంగారం, వెండి ధరలు..

అంతర్జాతీయంగా బంగారం ధరలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. ఇటీవల కొన్ని నెలలుగా రికార్డు స్థాయికి చేరుకున్న బంగారం ధర ఇన్వెస్టర్లకు వరంగా ఉన్నా, కొనుగోలు దారులకు మాత్రం భారంగా మారింది. ఇప్పుడు శుభకార్యాల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఒక్కోసారి మార్కెట్లో ధరలు పెరిగితే మరి కొన్నిసార్లు తగ్గుతూ కనిపిస్తాయి. గత రెండు మూడు రోజుల నుంచి గోల్డ్, వెండి ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గోల్డ్ గ్రాముకు ఒక రూపాయి పెరిగింది. అలాగే వెండి కేజికి రూ. 200 తగ్గింది. గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. హైదరాబాద్



నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. గతేడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాట పట్టారు. అన్ని దేశాలకు సుంకాలు విధించారు. దీంతో బంగారం ధర ఆకాశాన్ని తాకనుందనే అభిప్రాయాన్ని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 10 గ్రాముల బంగారం ధర రూ. 85 వేలు దాటిపోయింది. ఇక ఆ ధర రూ. లక్షకు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదనే చెబుతున్నారు. భారత్ సహా ప్రపంచంలోని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించారు. దీంతో బంగారం ధర ఆకాశానంటుతోందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు ఒక రూపాయి పెరిగి 1 గ్రాము రూ. 8,561 కాగా 10 గ్రాముల ధర రూ. 85,610గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు గ్రాముకు ఒక రూపాయి పెరిగి. ఒక గ్రాము రూ. 9,339 కాగా 10 గ్రాముల ధర రూ. 93,390గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## లాస్టిక్ ప్రాసెసింగ్ పరిశ్రమను ప్రారంభించిన మోటాన్

ప్లాస్టిక్ ప్రాసెసింగ్ పరిశ్రమ కోసం వినూత్న పరిష్కారాలను అందించటంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన మోటాన్ గ్రూప్, భారతదేశంలోని చెన్నైలో తమ అత్యాధునిక సౌకర్యం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతీయ ప్లాస్టిక్ రంగం యొక్క పెరుగుతున్న డిమాండ్లను తీర్చడంలో మోటాన్ యొక్క అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. నూతనంగా ప్రారంభించిన ఈ సౌకర్యం 2 మిలియన్ యూరోలు (సుమారు రూ.17 కోట్లు) పెట్టుబడిని సూచిస్తుంది, ఇది భారత మార్కెట్ సామర్థ్యంపై మోటాన్ యొక్క విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. మూడు ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న 20,000 చదరపు అడుగుల నిర్మాణం పరిశోధన, అభివృద్ధి , పంపిణీకి కేంద్రంగా పనిచేయనుంది. ఈ కార్యక్రమం, భారతీయ కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా అధిక-నాణ్యత కలిగిన ఉత్పత్తులు , సేవలను అందించే మోటాన్ సామర్థ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. మోటాన్ గ్రూప్ యొక్క చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఫుల్సాక్ సాండ్రా, కంపెనీ యొక్క ప్రపంచ లక్ష్యం నొక్కి చెబుతూ : "1947లో కాన్స్టాన్స్ సరస్సు ఒడ్డున స్థాపించబడిన మోటాన్, ప్లాస్టిక్ పరిశ్రమలో ప్రాసెస్ పెరిఫెరల్స్ కోసం ప్రముఖ భాగస్వామిగా అభివృద్ధి చెందింది, ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాలలో కార్యకలాపాలను నిర్వహిస్తుంది " అని అన్నారు.

మోటాన్ గ్రూప్ యొక్క చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ కార్ల్ లిథర్లాండ్, భారత మార్కెట్ యొక్క ప్రాముఖ్యతను వెల్లడిస్తూ "భారతదేశం మాకు అతి పెద్ద మార్కెట్‌గా నిలువనుంది మరియు మేము చాలా కాలంగా భారతీయ భాగస్వాములతో కలిసి పనిచేస్తున్నాము. ఈ సౌకర్యం ప్రారంభం ఇక్కడ మా కార్యకలాపాలను విస్తరించటంలో కీలకమైన క్షణాన్ని సూచిస్తుంది" అని అన్నారు. మోటాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఆనందకుమార్ రామచంద్రన్ విస్తరణ గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ : "ఈ సౌకర్యం మా వృద్ధి పథంలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది . భారత మార్కెట్ పట్ల మా అచంచలమైన నిబద్ధతను ప్రదర్శిస్తుంది" అని అన్నారు.



# జాతీయం – అంతర్జాతీయం

## వక్ఫ్‌బిల్లుపై సుప్రీంను ఆశ్రయించనున్న కాంగ్రెస్



న్యూఢిల్లీ : వక్ఫ్‌బిల్లుపై రాజ్యసభలో గురువారం వాడివేడి చర్చ జరిగిన అనంతరం.. శుక్రవారం తెల్లవారుజామున ఆమోదం పొందింది. అయితే ఈ వక్ఫ్ బిల్లుపై కాంగ్రెస్ సుప్రీంకోర్టులో సవాల్ చేయనుంది. ఈ విషయాన్ని ఆ పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేష్ శుక్రవారం వెల్లడించారు. 'కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే సుప్రీంకోర్టులో అనేక చట్టాలపై సవాల్ చేసింది. వాటిలో 2019 పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ), 2005 సమాచార హక్కు (ఆర్‌టిఐ) చట్టం సవరణలు, ఎన్నికల నిర్వహణ నియమాలు (2024) సవరణలు, ప్రార్థనా స్థలాల చట్టం 1991 వంటి వాటిపై కాంగ్రెస్ సుప్రీంలో సవాల్ చేసింది. వీటితోపాటుగా వక్ఫ్ సవరణ బిల్లు 2024పై కూడా కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది' అని జైరాం రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన సూత్రాలపై దాడులుగా భావించే మోడీ ప్రభుత్వం చేసే ఏ చర్యలనైనా కాంగ్రెస్ ప్రతిఘటిస్తూనే ఉంటుంది ఆయన అన్నారు.

## 3085కు పెరిగిన మయన్మార్ భూకంప మృతుల సంఖ్య

వారం రోజుల క్రితం మయన్మార్‌లో వచ్చిన భూకంపం తాలూకు మృతుల సంఖ్య 3085కు పెరిగింది. సెర్చ్,రెస్కూ బృందాలు మరిన్ని మృతదేహాలను కనుగొన్నట్లు అక్కడి సైనిక ప్రభుత్వం తెలిపింది. కాగా మానవతా సహాయక బృందాలు బతికి బయటపడిన వారికి వైద్యం, ఆశ్రయం కల్పించడానికి ముందుకు వచ్చాయి. మరి 4715 మంది గాయపడ్డారని, 341 మంది ఆచూకీ లేకుండా పోయారని సైన్యం తెలిపింది. మయన్మార్ రెండో అతిపెద్ద నగరమైన మాండలే సమీపంలో 7.7 తీవ్రతతో కూడిన భూకంపం శుక్రవారం సంభవించిందన్నది అందరికీ తెలిసిన విషయమే. ఆ భూకంపం అనేక భవనాలను, రోడ్లను, బ్రిడ్జిలను వేర్వేరు ప్రాంతాల్లో ధ్వంసం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్లుహెచ్‌ఓ) ప్రకారం నాలుగు ఆసుపత్రులు, ఓ హెల్త్ సెంటర్ పూర్తిగా ధ్వంసం అయ్యాయి. రోజురోజుకు గాయపడిన రోగుల సంఖ్య ఆసుపత్రుల్లో పెరుగుతున్నారని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మాండలేలో ఇండియా మొబైల్ హాస్పిటల్, రష్యన్ బెలారష్యన్ సంయుక్త హాస్పిటల్ పనిచేస్తున్నాయి.



## ట్రంప్ టారిఫోన్మాదం 50 దేశాలపై సుంకాలు విధింపు

అనుకున్నంతా అయింది. భారత్ నుండి దిగుమతి అవుతున్న వస్తువులు, ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 26 శాతం సుంకం విధించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ గొప్ప వ్యక్తి అని, మంచి స్నేహితుడని ప్రశంసిస్తూనే ప్రతీకార చర్యలకు పాల్పడ్డారు. అయితే ఇతర ఆసియా ఎగుమతిదారులైన చైనా (34 శాతం), వియత్నాం (46 శాతం), థారులాండ్ (36 శాతం), తైవాన్ (32 శాతం), ఇండోనేషియా (32 శాతం)తో పోలిస్తే భారత్‌పై విధించిన టారిఫ్ కొంత తక్కువేనని చెప్పాలి. కాగా భారత్‌తో పోలిస్తే ఆసియా దేశాలైన దక్షిణ కొరియా (25 శాతం), జపాన్ (24 శాతం), మలేసియా (24 శాతం)పై విధించిన సుంకం తక్కువగా ఉండడం గమనార్హం. యాభై దేశాలపై విధించిన సుంకాలకు సంబంధించిన వివరాలను వైట్‌హౌస్ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'విమోచన దినోత్సవ ప్రతీకార సుంకాలు' పేరిట ఈ సమాచారాన్ని అందించింది. ఇప్పటి వరకూ వివిధ దేశాలు తమపై విధించిన సుంకాల నుండి ఊరట పొందినందున ఈ రోజును విమోచన దినం (లిబరేషన్ డే)గా జరుపుకుంటామని ట్రంప్ గతంలోనే ప్రకటించారు. 'అమెరికా చరిత్రలోని ముఖ్యమైన రోజులలో ఇది ఒకటి. ఇది మా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన సందర్భం. అనేక సంవత్సరాలుగా కష్టజీవులైన అమెరికా ప్రజలు నిర్లక్ష్యానికి గురి కావాల్సి వచ్చింది. కానీ ఇప్పుడు అభివృద్ధి చెందేందుకు మాకు సమయం లభించింది' అని ఆయన తెలిపారు. ఇప్పుడు విధించినవి 'రాయితీతో కూడిన' సుంకాలని ట్రంప్ చెప్పుకున్నారు. అమెరికాపై ఆయా దేశాలు విధిస్తున్న సుంకాలలో ఇవి సగం మాత్రమేనని చెప్పారు.

## 'విశ్వ గురువు' పెదవి విప్పాలి!

### ట్రంప్ టారిఫ్ బాంబు'పై బృందా కరత్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మన దేశంపై అమానుషంగా వేసిన టారిఫ్ బాంబుపై 'విశ్వగురువు'గా చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎందుకు నోరుమెదపడం లేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్ ప్రశ్నించారు. సిపిఎం అఖిలభారత 24వ మహాసభ సందర్భంగా మదురైలోని సీతారాం ఏచూరి నగర్ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ట్రంప్ విధించిన టారిఫ్‌ల భారంపై మోడీ పెదవి విప్పాలని డిమాండ్ చేశారు. అమెరికా దిగుమతులు చేసుకునే భారతీయ ఉత్పత్తులపై 26% అదనపు పన్ను విధించడం ద్వారా ట్రంప్ ప్రభుత్వం భారతదేశంపై వాణిజ్య యుద్ధాన్ని ప్రకటించినట్టైంద ని ఆమె అన్నారు. దేశంపై తీవ్ర ప్రభావం చూపే ఈ చర్యపై ఏం చేయనుందో కేంద్రప్రభుత్వం ప్రకటించాలని ఆమె కోరారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై మోడీ ప్రభుత్వం ఇదే రకమైన యుద్ధం చేస్తోందని, ఈ చర్యలను ఆ దేశాల ప్రభుత్వాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని చెప్పారు. నామమాత్రపు చర్చకూడా జరపకుండా, పూర్తి ఏకపక్షంగా ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యపై 'ఎందువల్ల' విశ్వగురువు నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఎందుకు పెదవి విప్పడం లేదని ఆమె ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ మౌనం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని చెప్పారు. తమను తాము జాతీయవాదులుగా చెప్పుకునే ప్రభుత్వ పెద్దలు ఆచరణలో అమెరికాకు అడుగడుగునా దాసోహం అంటున్నారనడానికి ఇదొక నిదర్శనమని అన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ అసలు రంగు ట్రంప్ టారిఫ్‌లతో దేశ ప్రజల ముందు బట్టబయలైందని చెప్పారు. ఈ అంశంతో పాటు లోక్‌సభలో ఉన్న మంద బలంతో మోడీ ప్రభుత్వం బలవంతంగా ఆమోదింపచేసుకున్న వక్ఫ్ సవరణ బిల్లు అంశం కూడా మహాసభలో చర్చకు వచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆమె తెలిపారు. మోడీ ప్రభుత్వ ఈ చర్య రాజ్యాంగంపై నేరుగా దాడి చేయడమేనన్నారు. ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన ఈ సవరణ బిల్లును ఉపసంహరించుకునేంతవరకు తాము నిరంతరం పోరాటం చేస్తామని ఆమె చెప్పారు.

లోక్‌సభలో తమ పార్టీ సభ్యులు వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడారని, పలు ఇతర పార్టీల సభ్యులు కూడా వ్యతిరేకించారని అయినా మంద బలంతో ప్రభుత్వం ఆమోదింపచేసుకుందని చెప్పారు. రాజ్యసభలో ఏం జరగనుందో చూడాలని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్రాల స్థాయిలో కూడా తాము పోరాటం చేస్తామని, ఇతర పార్టీలు కూడా కలిసి రావాలని కోరారు.

## జార్ఖండ్‌లో 21 మంది జువైనల్స్ పరారీ

రాంచీ : ఒక అబ్జర్వేషనల్ హోమ్ గేటును పగలగొట్టి, గార్డులపై దాడి చేసి 21 మంది జువైనల్స్ పారిపోయిన ఘటన జార్ఖండ్‌లో చోటు చేసుకుంది. ఈ క్రమంలో వారు సిసిటివి కెమెరాలను కూడా ధ్వంసం చేశారు. పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోని చైబాసాలో అబ్జర్వేషనల్ హోమ్ వద్ద మంగళవారం సాయంత్రం 5 గంటలకు జరిగిన ఈ ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. హేమంత్ సోరెన్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

పారిపోయిన వారిని వెంటనే పట్టుకోవాలని, ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు నిర్వహించాలని మాజీ ముఖ్యమంత్రి బాబులాల్ మరాండి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విచారణ జరుగుతోందని పోలీసులు తెలిపారు. పారిపోయిన వారిలో నలుగుర్ని పట్టుకున్నట్లు తెలిపారు. వీరిలో ముగ్గురు వారి తల్లిదండ్రుల వద్దకు వెళ్లగా, మరొకర్ని స్థానికుల సహాయంతో పట్టుకున్నారు.

మిగిలిన వారందర్నీ కూడా పట్టుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

## విమానాశ్రయంలో చిక్కుకుపోయిన భారతీయులు..!



అంకారా: లండన్ నుండి ముంబయి ప్రయాణిస్తున్న విమానం తుర్కియేలో అత్యవసరంగా ల్యాండ్ కావడంతో 200 మందికి పైగా భారతీయులు చిక్కుకుపోయారు. 16 గంటలుగా ప్రయాణికులు అక్కడే నిలిచిపోయారని సీనియర్ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లండన్ నుండి ముంబయి ప్రయాణిస్తున్న వర్జిన్ అట్లాంటిక్ విమానం మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా తుర్కియేలోని మారుమూల దియార్‌బాకిర్ విమానాశ్రయం (డిఐవై)లో ఆవసరంగా ల్యాండ్ అయింది. ఒక ప్రయాణికుడు తీవ్ర భయాందోళనకు గురికావడంతో అతనికి వైద్య చికిత్స అనివార్యమైంది. అయితే ల్యాండింగ్ సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానం అక్కడే నిలిచిపోయినట్లు ఆ అధికారి తెలిపారు. విమానయాన సంస్థ ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని ప్రయాణికులు తెలిపారు. తమకు వసతి సౌకర్యం కూడా కల్పించలేదని, మారుమూల ప్రాంతం కావడంతో చిమ్మచీకటిగా ఉందని, బేస్ క్యాంప్ (సైనిక స్థావరం) కావడంతో బయటకు వెళ్లేందుకు కూడా అవకాశం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఆ విమానంలో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారనే అంశంపై స్పష్టత లేదు.

## ఆ 25 వేల టీచర్ల నియామకాలు చెల్లవు



పశ్చిమబెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఈ కేసులో దాఖలైన పిటిషన్లపై దర్యాప్తు చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ 25 వేల టీచర్ల నియామకాలు చెల్లవని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఆ నియామకాలను రద్దు చేస్తూ గతంలో కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం సమర్థించింది. ఈ కుంభకోణంపై గతేడాది ఏప్రిల్‌లో కలకత్తా హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్‌టెస్ట్ (ఎస్ఎల్ఎస్‌టి) టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామక ప్రక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేకాక, దీనికింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. ఈ తీర్పుపై సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం ఫిబ్రవరి 10న తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. తాజాగా తీర్పు వెలువరించింది. ఆ నియామక ప్రక్రియను కలుషితమైనది, కళంకమైనదిగా తప్పుపట్టింది. హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకునేందుకు సరైన కారణాలు లేవని పేర్కొంది. ఆ నియామకాలు చెల్లవని స్పష్టం చేసింది. అయితే ప్రభావిత ఉపాధ్యాయులకు కాస్త ఊరట కల్పించింది. ఈ నియామక ప్రక్రియ కింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు ఇప్పటివరకు అందుకున్న వేతనాలు, ఇతర భత్యాలను తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని వెల్లడించింది. ఇక మూడు నెలల్లో కొత్తగా టీచర్ల నియామకాలు పూర్తి చేయాలని సుప్రీం కోర్టు బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే దివ్యాంగ ఉపాధ్యాయులకు మానవతా కోణంలో ఊరట కల్పించింది. వారు విధుల్లో కొనసాగొచ్చని స్పష్టం చేసింది. ఇక ఈ కుంభకోణం వ్యవహారంపై మరింత సమగ్ర దర్యాప్తు జరపాలని గతంలో హైకోర్టు సీబీఐని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ దీదీ సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏప్రిల్ 4న విచారణ జరుపుతామని ధర్మాసనం పేర్కొంది.

## డీలిమిటేషన్‌పై ప్రకాశ్ కరత్ కీలకోపన్యాసం



మధురై : కేంద్ర ప్రభుత్వం చెబుతున్న లోక్‌సభ నియోజకవర్గాల పునర్ విభజన(డీలిమిటేషన్)తో దేశంలోని రాష్ట్రాల మధ్య సమతుల్యత దెబ్బతింటుందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు సిఎం ఎమ్‌కె స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ విధానాలతో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకికత్వానికి ముప్పు పొంచి ఉందని వారు హెచ్చరించారు. వాటి పరిరక్షణకు పిడికిలి బిగించాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశంలోని లౌకిక శక్తులు, పార్టీలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ(ఎం) 24వ అఖిల భారత మహాసభలను పురస్కరించుకుని గురువారం తమిళనాడులోని మదురైలోగల రాజా ముత్తయ్య హాల్‌లో 'ఫెడరలిజం, ప్రిన్సిపుల్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కె.బాలకృష్ణన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు సిఎం ఎమ్‌కె స్టాలిన్ ముఖ్య వక్తలుగా ప్రసంగించారు. సిపిఐ (ఎం) పొలిట్ బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ కీలకోపన్యాసం చేశారు. కర్ణాటక ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎమ్‌సి సుధాకర్ కూడా పాల్గొని ప్రసంగించారు.

## డీలిమిటేషన్‌తో సమతుల్యతకు ముప్పు

కేంద్ర ప్రభుత్వం చెబుతున్న లోక్‌సభ నియోజకవర్గాల పునర్ విభజన(డీలిమిటేషన్)తో దేశంలోని రాష్ట్రాల మధ్య సమతుల్యత దెబ్బతింటుందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు సిఎం ఎమ్‌కె స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ విధానాలతో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకికత్వానికి ముప్పు పొంచి ఉందని వారు హెచ్చరించారు. వాటి పరిరక్షణకు పిడికిలి బిగించాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశంలోని లౌకిక శక్తులు, పార్టీలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ (ఎం) 24వ అఖిల భారత మహాసభలను పురస్కరించుకుని గురువారం తమిళనాడులోని మదురైలోగల రాజా ముత్తయ్య హాల్‌లో 'ఫెడరలిజం, ప్రిన్సిపుల్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కె.బాలకృష్ణన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు సిఎం ఎమ్‌కె స్టాలిన్ ముఖ్య వక్తలుగా ప్రసంగించారు. సిపిఐ (ఎం) పొలిట్ బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ కీలకోపన్యాసం చేశారు. కర్ణాటక ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎమ్‌సి సుధాకర్ కూడా పాల్గొని ప్రసంగించారు. తొలుత ప్రకాశ్ కరత్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను ఏ విధంగా హరిస్తుందనే విషయాన్ని కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ప్రత్యక్షంగా చవి చూశాయని తెలిపారు. బ్రిటీష్ పాలనలో వైస్రాయల మాదిరిగా గవర్నర్ల వ్యవస్థను అడ్డు పెట్టుకుని కేంద్రం... రాష్ట్ర ప్రభుత్వాలను ఏ విధంగా ఇబ్బంది పెడుతుందో అందరికీ తెలుసునని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పదకొండేళ్ల కాలంలో సహకార సమాఖ్య వ్యవస్థపై ఒక పద్ధతి ప్రకారం దాడి జరుగుతోందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు,

అందుకు సంబంధించి రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలను మోడీ సర్కార్ యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని విమర్శించారు. తద్వారా ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వాలను ఆర్థికంగా, రాజకీయంగా, అస్థిరపరిచేందుకు కుట్రలు పన్నుతున్నారని హెచ్చరించారు.

## గాజాపై ఇజ్రాయిల్ దళాలు దాడి

గాజా : గాజాలోని ఖాన్ యూనస్ నగరంలోని నివాస భవనాలపై ఇజ్రాయిల్ సైన్యం వైమానిక దాడికి పాల్పడింది. ఇజ్రాయిల్ సైన్యం గాజా అంతటా జరిపిన బాంబు దాడుల్లో 80 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ దాడి తర్వాత శిథిలాల కింద చిక్కుకున్న పాలస్తీనియన్ల కోసం గాజా పౌర రక్షణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. మరోవైపు జబాలియా శరణార్థి శిబిరంలోని ఐక్యరాజ్యసమితి వైద్య సౌకర్యాల స్థావరంపైనా ఇజ్రాయిల్ దాడి చేసిందని, ఈ దాడిలో మహిళలు, చిన్నారులతో సహా 22 మంది మృతి చెందారని ఆరోపణలను ఇజ్రాయిల్ ఖండించింది. సిరియా, డమాస్కస్, హమాస్ గవర్నరేట్‌లపై ఇజ్రాయిల్ సైన్యం దాడి చేసినట్లు ఇజ్రాయిల్ సైన్యం ధృవీకరించింది. కాగా, మరోవైపు సిరియాపై ఇజ్రాయిల్ సైన్యం దాడి చేసింది. ఇజ్రాయిల్ సైన్యం చేసిన తాజా దాడిలో 9 మంది పౌరులు మృతి చెందారని, పలువురు గాయపడ్డారని దక్షిణా సిరియాలోని డెరా గవర్నరేట్‌లోని ప్రావిన్షియల్ ప్రభుత్వం తెలిపింది. సిరియా రాజధాని డమాస్కస్, మధ్య ప్రావిన్స్ హమాపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు బాంబు దాడికి పాల్పడ్డాయి. యెమెన్‌లోని హౌతి నియంత్రణలో ఉన్న ప్రాంతాలపై అమెరికా సైన్యం రాత్రిపూట దాడులు జరుపుతోంది. బుధవారం రాత్రి పౌరుల



వాహనాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా దాడులకు పాల్పడుతోందని హౌతి మీడియా నివేదించింది.

# చక్కని ఆరోగ్యం

## ఎండాకాలంలో ఉల్లిపాయ తింటున్నారా..?



ఉల్లిపాయ.. ఇది భారతీయ వంటకాలలో ప్రధానమైన అంశం. ఒక్కమాటలో చెప్పాలంటే ఉల్లిపాయలు లేని మన వంటకాలు లేవని కూడా చెప్పాలి. అలాగే, మనలో చాలా మందికి ఉల్లిపాయలను పచ్చిగా తినడం అలవాటు. ఉల్లిపాయలు ప్రపంచవ్యాప్తంగా రుచి, వాసన కోసం ఉపయోగిస్తారు. ఉల్లిపాయలతో వంటకాలకు కేవలం రుచి మాత్రమే కాదు..బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మలబద్ధకం నుంచి కంటి చూపు వరకు చాలా రకాలుగా ఉల్లిచేసే మేలు అంతా ఇంతా కాదని చెబుతున్నారు. అయితే, ఎండాకాలంలో ఉల్లిపాయలు తినటం మంచిదేనా..? డైటీషియన్లు, నిపుణులు చెప్పిన వివరాల ప్రకారం ఉల్లిపాయల్లో విటమిన్లు, మినరల్?లు?, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ముఖ్యపాత్రను పోషిస్తాయి. వేడి వల్ల వచ్చే సమస్యలు రాకుండా ఉండటానికి కూడా పచ్చి ఉల్లిపాయల్ని తినమని చాలా మంది సలహాలు కూడా ఇస్తుంటారు.పచ్చి ఉల్లిపాయల్ని తినడం వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం తగ్గుతుంది. అలాగే ఇది బాడీ హీట్ ను కూడా తగ్గిస్తుంది. ఎండాకాలం ఉల్లిపాయలు తింటే డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉంటారు. ఇది శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. ఉల్లిపాయలో ఫైబర్ కూడా అధిక మోతాదులో ఉంటుంది. ఇందులో ఉండే సల్ఫర్, పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. ఉల్లిపాయలు తినడం వల్ల చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. ఉల్లిపాయలు రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల జీర్ణశక్తిని కూడా పెంచుతాయి. ఉల్లిపాయలను తరచూ తీసుకోవడం వల్ల హానికరమైన %ఖఎ% కిరణాలు వేసవి సూర్యునితో సంబంధం ఉన్న పర్యావరణ టాక్సిన్స్ నుండి రక్షణను అందిస్తుంది. ఉల్లిపాయల్లో ఫ్లేవనాయిడ్ ఫినాలిక్ సమ్మేళనాలు, విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఉల్లిపాయల్లో నీరు పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వేసవిలో ఉల్లిపాయ తింటే మన శరీరానికి అవసరమైన హైడ్రేషన్ అందుతుంది. అంతేకాదు.. ఉల్లిపాయలో ఉండే పొటాషియం ఒక ముఖ్యమైన ఎలక్ట్రోలైట్, ఇది శరీరంలో ద్రవ సమతుల్యతను నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.



## అందం కోసం

### అనవసరంగా ఖర్చు చేస్తున్నారా..?

చాలామంది ఆరోగ్యంగా ఉండేందుకు ఆహార పదార్థాల్లో మార్పులు చేర్పులు చేసుకోవడంతో పాటుగా వ్యాయామాలు, యోగాసనాలు వంటివి కూడా చేస్తున్నారు. ముఖ్యంగా కొంతమంది అయితే ఉదయాన్నే లేచి సూర్య నమస్కారాలు కూడా చేస్తున్నారు. ఈ సూర్య నమస్కారాలు స్త్రీలు చేస్తే ఏం జరుగుతుందో మీకు తెలుసా? ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది అనేక తీవ్రమైన, అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒత్తిడి, విశ్రాంతి లేని జీవితంతో చిన్న వయసులోనే ఎక్కువగా బీపీ, షుగర్, ఊబకాయం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యంగా ఉండేందుకు మంచి అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నారు. చాలామంది ఆరోగ్యంగా ఉండేందుకు ఆహార పదార్థాల్లో మార్పులు చేర్పులు చేసుకోవడంతో పాటుగా వ్యాయామాలు, యోగాసనాలు వంటివి కూడా చేస్తున్నారు. ముఖ్యంగా కొంతమంది అయితే ఉదయాన్నే లేచి సూర్య నమస్కారాలు కూడా చేస్తున్నారు. ముఖ్యంగా స్త్రీలు ప్రతిరోజు ఉదయాన్నే సూర్యనమస్కారాలు చేయడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు పొందుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు ఉదయం పూట స్త్రీలు సూర్య నమస్కారం చేస్తే పురుషుల కంటే ఎక్కువ లాభాలు పొందుతారట.. రోజు ఉదయాన్నే సూర్య నమస్కారాలు చేస్తే శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలు కూడా తగ్గుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఉదయాన్నే నిద్ర లేచిన తర్వాత మహిళలు సూర్య నమస్కారాలు చేస్తే రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుందని చెబుతున్నారు. జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతున్న మహిళలు ఉదయాన్నే సూర్యనమస్కారం చేస్తే మంచి ఫలితాలు పొందుతారు. ముఖ్యంగా మలబద్ధకంతో బాధపడే వారు కూడా ఈ సూర్య నమస్కారాలు చేయడం వల్ల తొందరగా మంచి ఫలితాలు పొందగలుగుతారు. ఉదయాన్నే స్త్రీలు సూర్య నమస్కారం చేయడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. వయసు పైబడిన లక్షణాలు కనిపించకుండా చేస్తుంది. యవ్వనం మరింత పెరుగుతుంది.. కొంతమంది మహిళల్లో రోజు ఉదయం పూట సూర్య నమస్కారం చేస్తే జ్ఞాపకశక్తి కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## లంగ్స్ హెల్త్ కోసం బెస్ట్ ఫ్రూట్స్..!

మన శ్వాసకోశాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అధిక కాలుష్యం, పొగతాగడం, సరైన ఆహారం లేకపోవడం వల్ల ఊపిరితిత్తులు బలహీనపడతాయి. అలాంటి పరిస్థితుల్లో కొన్ని సహజమైన పండ్లు మన ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి రోజూ ఆహారంలో చేర్చడం మంచిది. మన శరీరంలోని ప్రతి అవయవం సరిగా పనిచేయాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారం అవసరం. ముఖ్యంగా ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని సహజమైన ఆహారాలను ప్రతిరోజూ తీసుకోవడం మంచిది. వీటిలో పండ్లకు ప్రత్యేక స్థానం ఉంది. కొన్ని ప్రత్యేకమైన పండ్లు ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో వాటి పనితీరును బలపరచడంలో సహాయపడతాయి. పైనాపిల్: పైనాపిల్‌లో సహజంగా ఉండే బ్రోమెలైన్ అనే పదార్థం శరీరంలో ఏర్పడే ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించడంలో ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది ఊపిరితిత్తుల్లో వాపును నియంత్రించి శ్వాస సంబంధిత ఇబ్బందుల నుంచి ఉపశమనం ఇస్తుంది. ఇందులో ఉండే మాంగనీస్




వంటి ఖనిజాలు కణజాలాలను మరింత బలంగా మార్చుతాయి.బొప్పాయి: బొప్పాయిలో విటమిన్ C అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. బొప్పాయి తినడం ద్వారా ఊపిరితిత్తులు పటిష్టంగా మారి వివిధ రకాల ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో శక్తి పొందుతాయి.కివీ: కివీ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో విటమిన్ C, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తూ వాపును తగ్గించడంలో సహాయపడతాయి. కివీని తరచుగా తీసుకుంటే శ్వాస సంబంధిత సమస్యలు తగ్గుతాయి.స్ట్రాబెర్రీలు: స్ట్రాబెర్రీల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో అవి కణజాలాలను రక్షించడంలో సహాయపడతాయి. వీటిలో విటమిన్ C కూడా పుష్కలంగా ఉండటం వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. స్ట్రాబెర్రీలు శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి స్వేచ్ఛా రాడికల్స్‌కి చెక్ పెడతాయి. దానిమ్మ: దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ C, విటమిన్ E వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల కణాలను బలపరిచి, వాతావరణంలో ఉన్న హానికరమైన వాయువుల నుంచి రక్షిస్తాయి. దానిమ్మ తరచూ తినడం వల్ల లంగ్స్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు.బ్లూబెర్రీలు: ఈ చిన్న పండ్లలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు శక్తివంతంగా పనిచేస్తాయి. ఇవి కణాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. బ్లూబెర్రీలు తినడం వల్ల ఊపిరితిత్తుల ఫంక్షన్ బాగా మెరుగవుతుంది ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది.ఆరెంజ్: నారింజ పండులో విటమిన్ C సమృద్ధిగా లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని వైరస్లు, బ్యాక్టీరియాల నుంచి కాపాడుతుంది. నారింజ తినడం వల్ల శ్వాస వ్యవస్థ బలంగా మారుతుంది. తరచుగా వచ్చే జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరంగా ఉంటాయి. ఈ పండ్లను ఆహారంలో చేర్చడం వల్ల ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా శరీరాన్ని సంపూర్ణ ఆరోగ్యంతో ఉంచవచ్చు.

## మధుమేహం ఉన్నవారు

### అరటి పండు తినొచ్చా..?

ఈ పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. ఈ కారణంగానే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సూచిస్తుంటారు. అయితే, డయాబెటిక్ రోగులు అరటిపండు తినవచ్చా అనే సందేహం చాలా మందిలో తలెత్తుతుంది? డయాబెటిస్.. ప్రస్తుతం చిన్నా, పెద్ద తేడాలేకుండా చాలా మందిని ఇబ్బంది





పెడుతున్న అనారోగ్య సమస్య. దీనిని సకాలంలో గుర్తించి తగిన నివారణ చేపట్టాలి. లేదంటే, ఆ వ్యక్తికి తీవ్రమైన హాని కలిగించవచ్చు. శరీరంలో ఇన్సులిన్ సరిగా పనిచేయకపోవడం వల్ల డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ అనేది క్లోమంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్. శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రించడం దీని పని. నిజానికి, మనం ఏం తిన్నా, తాగినా మన శరీరం దానిని కార్బోహైడ్రేట్‌లుగా విచ్ఛిన్నం చేసి చక్కెరగా మారుస్తుంది. దీని తరువాత, ఇన్సులిన్ హార్మోన్ శరీర కణాల నుండి చక్కెరను గ్రహించి శక్తిగా మారుస్తుంది. అయితే, డయాబెటిస్ వచ్చినప్పుడు శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. ఈ స్థితిలో రక్తంలో చక్కెర పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. ఈ కారణంగానే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సూచిస్తుంటారు. అయితే, డయాబెటిక్ రోగులు అరటిపండు తినవచ్చా అనే సందేహం చాలా మందిలో తలెత్తుతుంది? ఉదయాన్నే అరటి పండ్లను తినడం వల్ల శరీరానికి లెక్కలేనని ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో శరీరానికి కావలసిన వివిధ రకాల పోషకాలతో పాటు ఖనిజాలు కూడా ఎక్కువగా లభిస్తాయి. ఇవి పిల్లల నుంచి పెద్దల వరకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అరటిపండ్లలో విటమిన్ b6 తో పాటు విటమిన్ సి, ఐరన్ మాంగనీస్ క్యాల్షియం ఎక్కువ మోతాదులో లభిస్తాయి. ప్రతిరోజు ఉదయం అరటిపండు తినడం వల్ల శరీరంలో ఎముకల సమస్యల నుంచి కండరాల సమస్యల వరకు ఎన్నో వ్యాధులకు ఉపశమనం కలుగుతుంది.

అయితే చాలామందికి అరటి పండ్లపై ఉన్న సందేహం ఏంటంటే?? మధుమేహం ఉన్నవారు వీటిని తినొచ్చా అని.. నిజానికి అరటి పండ్లలో ఎన్నో రకాల పోషకాలు లభిస్తాయి.. అంతేకాకుండా కొన్ని అరటిపండు తీపి కూడా ఎక్కువ కలిగి ఉంటాయి. అరటి పండ్లు అధిక తీపిని కలిగి ఉంటాయని మధుమేహం ఉన్నవారు వీటికి దూరంగా ఉంటారు. కానీ, మధుమేహం ఉన్నవారు కూడా అరటి పండ్లను రోజు ఉదయం పూట తినొచ్చని కొంతమంది ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే సహజ చక్కెర శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు పరిమితంగా మాత్రమే అరటి పనులను తినడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## లంచ్ టైమ్‌లో

### ఈ ఫుడ్స్ అస్సలు తినకండి..

మధ్యాహ్న భోజనం శరీరానికి అవసరమైన శక్తిని అందించాలి. కానీ కొన్ని ఆహారాలు తీసుకోవడం వల్ల బరువు పెరగడమే కాకుండా ఆరోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, అధిక కొవ్వు, చక్కెర కలిగిన పదార్థాలను తినకూడదు. సరైన ఆహారం తీసుకుంటే శరీరం చురుకుగా ఉంటుంది, జీర్ణక్రియ మెరుగుపడుతుంది, ఆరోగ్యంగా ఉండొచ్చు. మధ్యాహ్న భోజనం మన శరీరానికి శక్తిని అందించడమే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రధాన భోజన సమయం. కానీ కొన్ని ఆహారాలను ఈ సమయంలో తింటే బరువు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాగే జీర్ణక్రియ మందగించడానికి శరీరానికి అనవసరమైన కొవ్వు చేరడానికి కారణమవుతుంది. అందుకే మధ్యాహ్న భోజనంలో కొన్ని ఆహారాలను తప్పించడం చాలా అవసరం. వైట్ బ్రెడ్ సాండ్విచ్‌ను మధ్యాహ్న భోజనంలో తినకూడదు. దీనిలో అధికంగా రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయి పెంచి కొంతసేపటి తర్వాత తిరిగి ఆకలిని పెంచేస్తాయి. దాంతో ఎక్కువ తినడం, బరువు పెరగడం జరుగుతుంది. పాస్తా.. ముఖ్యంగా అధిక క్రీమ్ కలిగిన పాస్తా మధ్యాహ్నం తినకూడదు. ఇది అధిక క్యాలరీలు, కొవ్వును కలిగి ఉంటుంది. దీనివల్ల జీర్ణక్రియ మందగించి అలసట వస్తుంది. లంచ్‌లో తేలికపాటి ఆహారం తీసుకుంటే శరీరం ఉల్లాసంగా ఉంటుంది. కొన్ని డ్రింక్స్‌లో అధికంగా చక్కెర ఉంటుంది. షుగర్ ఎక్కువగా ఉండే సాఫ్ట్ డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్‌ను మధ్యాహ్నం తాగితే బ్లడ్ షుగర్ లెవెల్స్ ఒక్కసారిగా పెరుగుతాయి. దీని ప్రభావం బరువుపై పడటమే కాకుండా డయాబెటిస్ వచ్చే అవకాశాలను పెంచుతుంది. బర్గర్, ఫ్రైస్, పిజ్జా లాంటి ఫాస్ట్ ఫుడ్స్ ఎక్కువగా తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఇవి అధికంగా కొవ్వు, ఉప్పు కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో నీరు నిల్వ ఉండేలా చేసి కడుపు పగిలినట్టుగా అనిపించేలా చేస్తాయి. అదే సమయంలో కొవ్వు పేరుకుని బరువు పెరగడానికి కారణమవుతాయి. చీజ్ ఎక్కువగా ఉండే ఆహారాలను మధ్యాహ్నం తినడం మంచిది కాదు. చీజ్‌లో అధిక కొవ్వు ఉండటం వల్ల జీర్ణక్రియ మందగించి బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఎక్కువగా ఫాస్ట్ ఫుడ్ లేదా ప్రాసెస్ చేసిన ఆహారం తీసుకుంటే కొవ్వు నిల్వ ఉండటంతో గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రాసెస్ చేసిన మాంసం తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఇవి ఎక్కువగా ప్రిజర్వేటివ్స్, ఉప్పు కలిగి ఉంటాయి. దీని వల్ల రక్తపోటు పెరగడం, గుండె సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. మధ్యాహ్న భోజనం శరీరానికి శక్తిని అందించాలి కానీ బరువు పెరగడానికి కారణం కాకూడదు. అందుకే తేలికపాటి పోషకమైన ఆహారం తీసుకోవడం మంచిది. ఆరోగ్యంగా ఉండాలంటే తినే తిండిపైన సరైన జాగ్రత్తలు తీసుకోవాలి.



# సినిమా








## ‘హారర్’ సినిమా సూపర్‌హిట్.. పార్ట్-3 కోసం లైన్ క్లియర్

కోలీవుడ్ దర్శకుడు అజయ్ జ్ఞానముత్తుకు గుర్తింపు తెచ్చిపెట్టిన చిత్రం ‘డీమాంటీ కాలనీ’ తెలుగులో కూడా ఈ సినిమాకు మంచి గుర్తింపు దక్కింది. అరుళ్ నిధి కథానాయకుడిగా నటించిన ఈ హారర్ కథా చిత్రం 2015లో విడుదలై అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో అజయ్ జ్ఞానముత్తు 9 ఏళ్ల తర్వాత డీమాంటీ కాలనీకి సీక్వెల్ చేశారు. ఇందులోనూ నటుడు అరుళ్ నిధినే కథానాయకుడిగా నటించారు. ఆయనకు జంటగా నటి ప్రియా భవానీ శంకర్ నటించారు. అరుణ్ పాండ్యన్, నటి మీనాక్షి గోవింరాజన్ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. పార్టు 1 కంటే మరింత భారీ బడ్జెట్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఈ చిత్రం గత ఏడాది తెరపైకి వచ్చి సూపర్ హిట్ అయ్యింది.కాగా ఈ చిత్రానికి పార్టు -3 ఉంటుందని చివరిలో లీడ్ ఇచ్చారు. దీంతో డీమాంటీ కాలనీ సీక్వెల్ గురించి ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. దీంతో ఆ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్ తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ప్రస్తుతం డిమాంటీ కాలనీ %-%3 చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి చిత్రాన్ని వచ్చే ఏడాది విడుదల చేయడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కాగా ఇందులోనూ అరుళ్ నిధినే హీరోగా నటించనున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది.



## హీరోకి సక్సెస్ లేకుంటే ఇబ్బందులు తప్పవు

ఏ హీరోకైనా సక్సెస్, ఒక మార్కెట్ ఉండాలి. లేకుంటా ఆయన సినిమాల రిలీజ్ లకు ఇబ్బందులు తప్పవు. ఆరేళ్ల క్రితం నా సినిమాలు సరిగా ఆడకపోవడం వల్ల అప్పుడు నటించిన 28 డిగ్రీ మూవీకి బిజినెస్ జరగలేదు. ప్పటికి థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇంతగా లేవు. ఇది లవ్ అండ్ థ్రిల్లర్ కాబట్టి సినిమా ఎవరికి చూపించినా కొన్ని ఛేంజెస్ చెప్పేవారు. సినిమాలో అది మార్చు ఇది మార్చు అని డైరెక్టర్ గారిని చాలా ఇబ్బంది పెట్టారు. ఓటీటీల్లో కూడా సరైన ఆఫర్స్ రాలేదు.పొలిమేర సక్సెస్ తర్వాత ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి గారు 28 డిగ్రీ సినిమా చూసి ఇంత మంచి ఎమోషన్, డ్రామా ఉన్న సినిమాను ఎందుకు రిలీజ్ చేయలేదు, నేను రిలీజ్ చేస్తా అని ముందుకొచ్చారు. 28 డిగ్రీ థియేటర్ లోనే కాదు రేపు టీవీ, ఓటీటీ ఏ వేదిక మీద రిలీజైనా ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది’ అన్నారు యంగ్ హీరో నవీన్ చంద్ర అన్నారు. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా 28 డిగ్రీ ఈ చిత్రాన్ని ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీతో రూపొందించారు “పొలిమేర” ఫేమ్ డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్. ‘28 డిగ్రీ చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై యంగ్ ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. నవీన్ చంద్ర సరసన షాలినీ వడ్నికట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ నెల 4న థియేటర్స్‌లో విడుదల ?కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరో నవీన్‌చంద్ర మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. ఆరేళ్ల కిందట ఈ మూవీ జర్నీ బిగిన్ అయ్యింది. ఒకరోజు రెస్టారెంట్ లో ఉండగా డా. అనిల్ విశ్వనాథ్ కలిసి తన దగ్గర స్టోరీ ఉందని చెప్పారు. రెండ్రోజుల తర్వాత కథ విన్నాను. చాలా యూనిక్ గా అనిపించింది. 28 డిగ్రీల టెంపరేచర్ లో తన జీవిత భాగస్వామిని కాపాడుకునే వ్యక్తి కథ ఇది. ఈ క్రమంలో ఆ జంట చేసిన ఎమోషనల్ జర్నీ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఆసక్తికరంగా సాగుతుంది. వినగానే ఈ కథ కొత్తగా ఉందని అనిపించింది. అప్పటికి నాపై అందాల రాక్షసి మూవీ ఎఫెక్ట్ చాలా ఉండేది. ఆ మూవీ తర్వాత కొన్ని వేరే జానర్ మూవీస్ చేసినా లవ్ స్టోరీ మూవీస్ లో ఎక్కువ ఆఫర్స్ వచ్చేవి. “28ళీ%జ%” సినిమాను బిగిన్ చేశాం. ఆ మూవీలో నేను తప్ప మిగతా అంతా కొత్త వాళ్లే. ఫస్ట్ డే షూటింగ్ తర్వాత డైరెక్టర్ అనిల్ మూవీని బాగా తెరకెక్కించగలడనే నమ్మకం ఏర్పడింది. 28 డిగ్రీ సినిమా రెండు ప్రాంతాల్లో జరుగుతుంది. ఒకటి వైజాగ్, రెండోది జార్జియా. ఫస్ట్ అమెరికా అనుకున్నాం కానీ ఆ టైమ్ లో విదేశీ ఆర్టిస్టులకు ఎంట్రీ కష్టంగా ఉండేది. జార్జియా వెళ్లినప్పుడు కూడా రెండుసార్లు రిజెక్ట్ అయి వెనక్కి వచ్చాం. ఆ తర్వాత లోకల్ గా ఈ వార్త బాగా ప్రచారం కావడంతో మళ్లీ చిత్రీకరణకు పర్మిషన్ ఇచ్చారు. మన కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సమస్య ఉంటే మనం ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాం. అప్పుడు కష్టం కూడా ఇష్టంగా మారుతుంది. మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ అయిన కార్తీక్, అంజలి ప్రేమించుకుని పెళ్లి చేసుకుంటారు. వాళ్లిద్దరు డాక్టర్స్ గా సెటిల్ అవుతారు. అయితే అంజలికి అనారోగ్య సమస్య వల్ల ఆమెను 28 డిగ్రీ టెంపరేచర్ లోనే చూసుకోవాలి. ఇలా నిజంగా ఎవరికీ జరగదు. పుస్తకాల్లో ఉన్న ఒక థియరీని తీసుకుని దాన్ని సినిమాటిక్ గా మలిచారు మా డైరెక్టర్. డాక్టర్ కాబట్టి అనిల్ విశ్వనాథ్ సినిమాలో మెడికల్ టర్మ్ప్ చాలా డీటెయిల్డ్ గా రాశారు. కోవిడ్ తర్వాత థ్రిల్లర్స్, యాక్షన్ మూవీస్ ఎక్కువయ్యాయి. మూవీస్ లో హింస పెరిగింది. సొసైటీలో కూడా హింస పెరిగింది. ఎక్కడ చూసినా క్రైమ్ న్యూస్ వింటూనే ఉన్నాం. సినిమాల్లోనూ అలాంటి క్రైమ్స్ చూసేందుకు ప్రేక్షకులు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. నేను హీరోగా చేసే సినిమాలకు ప్రొడక్షన్ సైడ్ స్ట్రాంగ్ గా ఉన్నారా లేదా అని చూసుకుంటున్నాను. క్యారెక్టర్స్ చేస్తే అది లైఫ్ లీడ్ చేయడానికి, కొంత డబ్బు సంపాదించడానికి, నా క్రాఫ్ట్ ను కెరీర్ ను లైఫ్ ను బ్యాలెన్స్ చేసుకుంటూ చేస్తున్నా. అరవింద సమేత వీర రాఘవలో నేను చేసిన క్యారెక్టర్ కు చాలా మంచి పేరొచ్చింది. నా కెరీర్ కు టర్నింగ్ పాయింట్ అయ్యింది. ఇప్పుడు అదే బ్యానర్ లో రవితేజ హీరోగా నటిస్తున్న మాస్ జాతర చిత్రంలో ఓ సరికొత్త క్యారెక్టర్ లో నన్ను చూస్తారు.




## ఆ సీన్ కావడం వల్లే తప్పలేదు

డీజే టిల్లుతో ఒక్కసారిగా స్టార్‌గా మారిన టాలీవుడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ. గతేడాది టిల్లు స్క్వేర్‌తో మరో అభిమానులను మెప్పించిన సిద్ధు సినిమాతో అలరించేందుకు రెడీ అయిపోయాడు. సిద్ధు- బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో వస్తోన్న సరికొత్త యాక్షన్ మూవీ జాక్. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సిద్ధు మాట్లాడారు. మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. అయితే జాక్ ట్రైలర్‌లో ఎక్కువగా బూతు పదాలు ఉపయోగించడంపై సిద్ధును ప్రశ్నించారు. అవును.. బూతులు వాడాం.. కానీ అక్కడ సీన్‌కు తగినట్లుగానే పెట్టాల్సి వచ్చిందని సిద్ధు అన్నారు. ఈ విషయంలో హీరో క్యారెక్టర్‌కు.. ఆ సమయంలో ఎమోషన్‌కి ఆ డైలాగ్స్ పెట్టామని తెలిపారు. పీక్ క్లైమాక్స్ కావడంతో ఆ ఎమోషన్‌కు అది కరెక్ట్ అని అలా చేసినట్లు సిద్ధు వెల్లడించారు. అలాగే మీ మూవీ సెన్సార్ పూర్తయిందా? అని ప్రశ్నించగా.. ఆ విషయం తనకు ఇంకా తెలియదని బదులిచ్చారు. కాగా.. ఈ చిత్రంలో సిద్ధు సరసన బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించింది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్, బాపినీడు నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఈ నెల 10న థియేటర్లలో సందడి చేయనుంది.

# చైనాకు అమెరికా సుంకాల దెబ్బ

అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, అమెరికా సుంకాల భారం చైనాపై ఎక్కువగా పడుతోంది. దీనివల్ల భారతీయ ఎగుమతులకు కొత్త అవకాశాలు తెరుచుకోనున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. చైనాపై అమెరికా సుంకాలు 65% లేదా అంతకంటే ఎక్కువ ఉండగా, భారత్‌పై సుంకాలు 27% మాత్రమే ఉన్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులకు మరింత గిరాకీ లభిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మార్కెట్ వర్గాల ప్రకారం... ముఖ్యంగా సాంకేతిక ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, రత్నాలు, ఆభరణాలు, వస్త్రాలు వంటి రంగాల్లో భారత్ దూసుకుపోయే అవకాశం ఉంది. ఈ విషయంపై ఈవై ఇండియా ట్రేడ్ పాలసీ లీడర్ అగ్నేశ్వర్ సేన్ మాట్లాడుతూ, ఇతర ప్రాంతీయ ఎగుమతిదారులపై తీవ్ర ప్రభావం చూపే రంగాలలో భారతదేశానికి పోటీతత్వం పెరిగే అవకాశం ఉంది అన్నారు. అంతేకాకుండా, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సప్లై చెయిన్ వ్యవస్థలను పునర్నిర్మించాలని, ఆసియాలోని ఎఫ్ టీఏ భాగస్వాములతో సహకరించాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ 10 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసింది. రాబోయే సంవత్సరాల్లో పాలసీ మద్దతు, అనుకూల పన్ను విధానం ఉంటే ఈ సంఖ్య 100 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని ఐసీఈఏ అంచనా వేసింది. భారత్, అమెరికా మధ్య సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరితే, భారత ఎలక్ట్రానిక్స్ వాణిజ్యం మరింత వృద్ధి



చెందుతుందని ఐసీఈఏ ఛైర్మన్ పంకజ్ మొహింద్రూ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తక్కువ ధర కలిగిన కార్ల విభాగంలో భారతదేశ ఎలక్ట్రిక్ వాహన రంగం అమెరికా మార్కెట్‌లో ఎక్కువ వాటాను పొందే అవకాశం ఉందని ఈవై ఇండియా పార్టనర్ సౌరభ్ అగర్వాల్ అన్నారు. 2023లో చైనా ఆటో మొబైల్, విడిభాగాల ఎగుమతులు 17.99 బిలియన్ డాలర్లుగా ఉండగా, భారత్ ఎగుమతులు 2.1 బిలియన్ డాలర్లు మాత్రమే. ఈ వ్యత్యాసాన్ని అధిగమించడానికి ప్రభుత్వం పీఎల్ఐ పథకాన్ని మరింత మెరుగుపరచాలని నిపుణులు సూచిస్తున్నారు. అమెరికా సుంకాల నేపథ్యంలో చైనాకు ఎదురుదెబ్బ తగలడం, భారత్‌కు కలిసిరావడం అనేది ఆర్థికంగా ఒక ముఖ్య పరిణామం అని... దీనిని సద్వినియోగం చేసుకుంటే, భారతీయ ఎగుమతులు కొత్త శిఖరాలను అధిరోహించగలవని నిపుణులు పేర్కొన్నారు.

## 'సుప్రీం' తీర్పును అంగీకరించబోం..

# నోట్ల కట్టలతో దొరికిన జడ్జిని ఏం చేశారు?

**న్యూఢిల్లీ :** పశ్చిమ బెంగాల్‌లో 25 వేల మంది టీచర్ల నియామకాలను రద్దుచేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. న్యాయ వ్యవస్థపై తమ ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉందని.. అయినప్పటికీ ఈ తీర్పును అంగీకరించబోమని అన్నారామె. ఈ దేశ పౌరురాలిగా నాకు ప్రతీ హక్కు ఉంటుంది. అలా.. మానవతా ధృక్పథంతో నా అభిప్రాయం తెలియజేస్తున్నా. న్యాయమూర్తులపై అపారమైన గౌరవం ఉన్నప్పటికీ ఈ తీర్పును నేను అంగీకరించబోను. అయినప్పటికీ ప్రభుత్వపరంగా కోర్టు చెప్పినట్లు నడుచుకుంటాం. స్కూల్ సర్వీస్ కమిషన్‌ను రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ తిరిగి ప్రారంభించాలని కోరినట్లు తెలిపారామె. ఈ క్రమంలోనే ఢిల్లీ నోట్ల కట్టల జడ్జి అంశాన్ని ఆమె ప్రస్తావించారు. ఒక సిట్టింగ్ జడ్జి నివాసంలో నోట్ల కట్టలు దొరికితే కేవలం ట్రాన్స్‌ఫర్‌తో సరిపెడతారా?. అదే నియామకాల్లో మోసం జరిగిందని మొత్తం ప్రక్రియనే రద్దు చేస్తారా?. అలాంటప్పుడు వీళ్లను(అభ్యర్థులను) ఎందుకు బదిలీతో సరిపెట్టకూడదు అని మమతా అన్నారు. అలాగే.. నియామకాల రద్దుకు సంబంధించి ఆదేశాలు ఇచ్చిన తొలి జడ్జి ఇప్పుడు బీజేపీ ఎంపీగా(అభిజిత్ గంగోపాధ్యాయను



ఉద్దేశించి..) ఉన్నారని, ఈ తీర్పు వెనుక బీజేపీ, సీపీఎంల కుట్ర దాగుంది అని అన్నారామె. బెంగాల్ విద్యా వ్యవస్థ కుప్పకూల్చాలని బీజేపీ ఉవ్విళ్లూరుతోందని మండిపడ్డారామె. బెంగాల్‌లో 25 వేల మంది టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ నియమకాలను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఇవాళ సుప్రీం కోర్టు ఆ తీర్పును సమర్థించింది. ఈ నియామకాల ప్రక్రియ మొత్తం మోసపూరితంగా జరిగినట్లు స్పష్టమవుతోంది. తిరిగి సరిదిద్దుకోలేని కళంకం ఇది. ఎలాంటి మోసానికి పాల్పడకుండా ఎంపికైన అభ్యర్థులు కూడా బాధపడాల్సి వస్తోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. హైకోర్టు తీర్పు విషయంలో ఎలాంటి జోక్యం చేసుకోబోమని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ స్పష్టం చేసింది. అయితే సుప్రీం కోర్టు వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మమతా బెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరి కారణంగా.. అంతమందిని శిక్షించడం ఏంటని ప్రశ్నించారామె. ఇది కేవలం 25 వేల మంది అభ్యర్థులకు మాత్రమే సంబంధించిన విషయం కాదని.. వాళ్ల కుటుంబాలకు సంబంధించిన అంశమని అన్నారామె. 2016లో జరిగిన 25 వేల టీచర్ల నియామకాల్లో అక్రమాలు జరిగినట్లు గతంలో పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన కలకత్తా హైకోర్టు ఈ నియామకాలను రద్దు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈక్రమంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకునేందుకు సరైన కారణాలు లేవని పేర్కొంది. మూడు నెలల్లో కొత్తగా టీచర్ల నియామకాలు చేపట్టాలని ఆదేశించింది.

# రాజ్యసభలో వక్ఫ్ బిల్లు

**న్యూఢిల్లీ :** కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నేడు రాజ్యసభలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 12 గంటల సుదీర్ఘ చర్చ అనంతరం ఆమోదం పొందిన మరుసటి రోజే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు.వక్ఫ్ ఆస్తులను ముస్లిమేతరులు నిర్వహిస్తారనే తప్పుడు అభిప్రాయాన్ని ప్రతిపక్షాలు వ్యాప్తి చేస్తున్నాయని, అందులో నిజం లేదని రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు భారీ భూ బ్యాంకును కలిగి ఉన్నప్పటికీ ముస్లిం సమాజం ఎలా బాధపడుతోందో సచార్ కమిటీ నివేదిక పేర్కొన్న వైనాన్ని ఆయన ఉటంకించారు.రాజ్యసభలో రిజిజు మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2013లో వక్ఫ్ బిల్లుకు సవరణలు చేసిందని, ఆ తప్పులను తాము తాజాగా చేసిన సవరణలు ఎలా సరిదిద్దుతాయో కూడా వివరించి చెప్పారు. వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని 2013లో సెలెక్ట్ కమిటీ అంగీకరించిందని, దేశంలోనే ఇది మూడవ అతిపెద్ద భూ యజమానిగా ఉన్నప్పటికీ, మైనారిటీ వర్గానికి ప్రయోజనం చేకూర్చేందుకు వనరులను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైందని అన్నారు.వక్ఫ్ బోర్డుల కూర్పు గురించి వివరిస్తూ... కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో వక్ఫ్ బోర్డుల పాలకవర్గాల్లో మహిళా సభ్యులను చేర్చడానికి సంబంధించి ఒక ముఖ్యమైన సంస్కరణను తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. కేంద్ర వక్ఫ్ మండలిలో 10 మంది సభ్యులు ఉంటారని, అందులో ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని, నలుగురు వ్యక్తులు భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి వంటి జాతీయ స్థాయి ప్రముఖులు ఉంటారని కిరణ్ రిజిజు వివరించారు. రాష్ట్రాల్లోని వక్ఫ్ బోర్డులో 11 మంది సభ్యులు ఉంటారని, అందులో ముగ్గురు ముస్లిమేతరులు ఉండవచ్చని, ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు.వక్ఫ్ బోర్డులోని సెక్షన్ 40ను రద్దు చేశామని, దీని ద్వారా ఏ ఆస్తి అయినా తమదేనని మతపరమైన సంస్థ క్లెయిమ్ చేసే అధికారం ఉండేదని తెలిపారు. ప్రభుత్వ భూమిని వక్ఫ్ క్లెయిమ్ చేయకూడదని, షెడ్యూల్డ్ తెగల ఆస్తులను మార్చడానికి వీల్లేదని, వాటిని వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించకూడదని స్పష్టం చేశారు. ఈ మేరకు రెండు పెద్ద సవరణలను చేశామని రిజిజు రాజ్యసభకు



తెలియజేశారు.

భారతదేశంలో వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, నియంత్రణకు సంబంధించి 1995లో వక్ఫ్ చట్టం అమలులోకి వచ్చింది. అయితే, ఈ చట్టం లోపభూయిష్టంగా ఉందంటూ మోదీ సర్కారు సవరణ తీసుకొచ్చింది. దీనికి నిన్న లోక్ సభ ఆమోదముద్ర వేసింది. ఇంతకీ ఈ మార్పుల సంగతి ఒక్కసారి చూద్దాం. 1995 లో చట్టం ముస్లిం సమాజంలో దానధర్మాల ఆస్తులను మతపరమైన, సామాజిక ఉద్దేశాల కోసం రక్షించడానికి రూపొందింది. అయితే, దీనిలో కొన్ని లోపాలు అవినీతి, ఆస్తుల దుర్వినియోగం, పారదర్శకత లేమి కారణంగా కేంద్ర ప్రభుత్వం 2025లో వక్ఫ్ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టింది.1995 చట్టం ప్రకారం వక్ఫ్ అనేది ముస్లిం చట్టం కింద ఒక వ్యక్తి తన ఆస్తిని మతపరమైన, దాతృత్వ ఉద్దేశాల కోసం శాశ్వతంగా అంకితం చేయడం. ఇది మూడు రకాలుగా ఏర్పడుతుంది: 1) ప్రకటన ద్వారా, 2) దీర్ఘకాల వినియోగం ఆధారంగా (వక్ఫ్ బై యూజర్), 3) వారసత్వం అంతరించినప్పుడు (వక్ఫ్-అలల్-ఔలాద్). ఈ చట్టం కింద వక్ఫ్ బోర్డులకు ఆస్తులను నిర్వహించే, వాటిని వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉంది. సర్వే కమిషనర్ ఆస్తుల సర్వే చేస్తారు. వివాదాలను వక్ఫ్ ట్రిబ్యునల్స్ పరిష్కరిస్తాయి, వీటి నిర్ణయాలు అంతిమంగా పరిగణిస్తారు. ఈ చట్టం ప్రకారం, వక్ఫ్ బోర్డు సభ్యులు ముస్లింలు మాత్రమే కావాలి, ఆస్తులపై బోర్డుకు పూర్తి నియంత్రణ ఉంటుంది. అయితే, ఈ విధానంలో పారదర్శకత లేకపోవడం, ఆస్తుల దుర్వినియోగం వంటి సమస్యలు ఎదురయ్యాయి. ఉదాహరణకు కొన్ని రాష్ట్రాల్లో వక్ఫ్ బోర్డులు ప్రభుత్వ ఆస్తులను కూడా వక్ఫ్‌గా ప్రకటించడం వివాదాస్పదమైంది.ఇక, కొత్తగా తెచ్చిన 2025 బిల్లు వక్ఫ్ చట్టాన్ని "యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్, ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్"గా పేరు మార్చుతోంది. ఈ బిల్లు పారదర్శకత, సాంకేతికత ఆధారిత నిర్వహణను లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త నిబంధనల ప్రకారం, వక్ఫ్ ఆస్తిగా ప్రకటించాలంటే ఆ వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లాం ఆచరించి ఉండాలి. ఆస్తి అతని సొంతం కావాలి. తాజా చట్టంలో "వక్ఫ్ బై యూజర్" నిబంధన తొలగించబడింది. వక్ఫ్-అలల్-ఔలాద్‌లో స్త్రీలతో సహా వారసుల హక్కులు కాపాడబడతాయి. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుండి జిల్లా కలెక్టర్‌కు మారింది. వక్ఫ్ ఆస్తుల వివరాలు ఆరు నెలల్లో కేంద్రీయ పోర్టల్‌లో నమోదు చేయాలి. వక్ఫ్ బోర్డుల్లో ఇద్దరు స్త్రీలతో పాటు ఇద్దరు ముస్లిం కాని సభ్యులను చేర్చాలి. ట్రిబ్యునల్ నిర్ణయాలు అంతిమం కావు. 90 రోజుల్లో హైకోర్టులో అప్పీల్ చేయవచ్చు. సెక్షన్ 40 తొలగించబడి, వక్ఫ్ బోర్డులు ఏకపక్షంగా ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉండదు.1995 చట్టం వక్ఫ్ ఆస్తుల రక్షణపై దృష్టి పెట్టగా, 2025 బిల్లు పారదర్శకత, దుర్వినియోగ నివారణ, స్త్రీల హక్కుల సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చింది. అయితే, వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తి తగ్గడం, ప్రభుత్వ జోక్యం పెరగడం వివాదాస్పదమైంది. ఈ సవరణలు ముస్లిం సమాజ ఆస్తుల నిర్వహణలో కొత్త దశను తెస్తాయా లేదా అన్నది చూడాలి.

## భర్తపై భార్య దాడి
## సీసీటీవీలో రికార్డు .. కోర్టుకు సమర్పించిన భర్త

**భోపాల్ :** ఓ భార్య చాలా పైశాచికంగా, క్రూరంగా ప్రవర్తించింది. ఆమె అలా చేస్తున్న విషయం బయటికి చెప్తే.. ఈ సమాజం నమ్ముతుందో లేదో అని ఓ భర్త కెమెరాలను నమ్ముకున్నాడు. తనపై ప్రతి రోజు తన భార్య జరుపుతున్న హింసను ఎలాగైనా బయటపెట్టాలని తన బెడ్‌రూమ్‌లో రహస్య కెమెరా పెట్టాడు. ఎప్పటిలానే తన ఆ భార్య తన భర్తపై బెడ్ మీద హింసించడం మొదలుపెట్టింది. ఆ దృశ్యాలన్ని ఆ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ఆ వీడియో తీసుకొని.. భర్త నేరుగా వెళ్లి పోలీసులకు చూపించాడు. దాంతో పోలీసులు కూడా ఆశ్చర్యపోయి.. వామ్మో ఈమె మామూలు ఆడది కాదంటూ ఆమెపై కేసు నమోదు చేశారు.ఇంతకీ ఆ భార్య ఎలా వేధించింది, ఎందుకు హింసింది అనే విషయానికి వస్తే.. మధ్యప్రదేశ్‌లోని పన్నాలో ఇద్దరు దంపతులు కాపురం ఉంటున్నారు. కాగా, ఆ భార్యకు డబ్బు పిచ్చి, డబ్బు, బంగారం, వెండి ఇవ్వాలంటూ తరచూ భర్తను వేధించేది. చాలా సార్లు తన తల్లి సమక్షంలోనే దాడి కూడా చేసేది. తన భార్య చేస్తున్న హింసను తట్టుకోలేకపోయిన అతను రహస్య కెమెరాలు పెట్టి, తన భార్య నిజ స్వరూపం, తనను ఎలా కొట్టి హింసిస్తుందో ఈ సమాజానికి తెలిసేలా చేశారు. తన భార్య ఈ విధంగా తనను శారీరంగా వేధిస్తోందంటూ ఆ వీడియో చూపించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా, ఆ మహిళ తన భర్తపై దాడి చేస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తున్నాం



**న్యూఢిల్లీ :** అమెరికా దేశాధ్యక్షుడిగా పాలన పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు పరస్పర సుంకాలు విధిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ అంశంపై భారత వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం స్పందించింది. డొనాల్డ్ ట్రంప్ విధించిన 27 శాతం సుంకాల వల్ల ఎదురయ్యే చిక్కులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని వెల్లడించింది. అలాగే అమెరికా కొత్త వాణిజ్య విధానంలోని అభివృద్ధి కారణంగా తలెత్తే కొత్త అవకాశాలను సైతం అధ్యయనం చేస్తున్నామని తెలిపింది. వికసిత భారత్‌ను దృష్టిలో పెట్టుకొని.. దేశంలోని పరిశ్రమలు, ఎగుమతిదారులతో సహా వాటాదారులతో చర్చలు జరుపుతూన్నామని వివరించింది. అలాగే సుంకాల అంచనాలతో పాటు ఎదురయ్యే పరిస్థితులను సైతం అంచనా వేస్తున్నామని పేర్కొంది. అమెరికా కొత్త వాణిజ్య విధానం వల్ల కలిగే అవకాశాలను సైతం అధ్యయనం చేస్తుందని తెలిపింది. ఇక అమెరికా అధ్యక్షుడు అన్ని వాణిజ్య భాగస్వాముల నుంచి దిగుమతులపై 10 నుంచి 50 శాతం వరకు అదనపు విలువలకు తగ్గట్లుగా సుంకాలు విధిస్తూ పరస్పర సుంకాలపై ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారని వాణిజ్యం, పరిశ్రల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2025, ఏప్రిల్ 5వ తేదీ నుంచి 10 శాతం బేస్ లైన్ సుంకం అమల్లోకి వస్తుందంది. ఏప్రిల్ 9వ తేదీ నుంచి అదనపు విలువలకు తగ్గట్లు విధుల సుంకం అమల్లోకి రానుందని పేర్కొంది. భారత్ నుంచి దిగుమతులపై 27 శాతం సుంకాన్ని యూఎస్ దేశాధ్యక్షుడు ట్రంప్ విధించారు. అలాగే యూరోపియన్ యూనియన్‌కు 20 శాతం, జపాన్‌కు 24 శాతంతోపాటు దక్షిన కొరియాకు 25 శాతం సుంకం విధించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ మీడియాలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తన స్నహితుడని తెలిపారు. తమతో ఆయన సరిగ్గా వ్యవహరించడం లేదన్నారు. వాళ్లు మా నుంచి 52 శాతం సుంకం వసూల్ చేస్తున్నారన్నాని చెప్పిన సంగతి తెలిసిందే.

## న్యాయమూర్తులంతా
## ఆస్తుల వివరాలు వెల్లడించాలి



**న్యూఢిల్లీ :** న్యాయమూర్తుల ఆస్తుల వివరాలకు సంబంధించి కీలక నిర్ణయం వెలువడింది. ఫుల్ కోర్టు సమావేశంలో ఆస్తుల వివరాల వెల్లడికి న్యాయమూర్తులు ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు. ప్రతి ఏడాదీ క్రమంగా తమ ఆస్తుల వివరాలను భారత ప్రధాన న్యాయమూర్తికి వెల్లడించడానికి న్యాయమూర్తులు అంగీకరించారు. న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కూడా సీజేఐ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు లభించిన నేపథ్యంలో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించడంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఫుల్‌కోర్టు సమావేశంలో తమ ఆస్తులను భారత న్యాయమూర్తికి వెల్లడించేందుకు అంగీకరించారు. గతంలో కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ఆస్తుల వివరాలపై కొంతమేర చర్చ జరిగింది. 2009లో న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను స్వచ్ఛందంగా వెల్లడించాలని కొంతమంది పేర్కొన్నారు. దానిపై ఒత్తిడి పెరిగినప్పటికీ ఆస్తుల ప్రకటన అనేది స్వచ్ఛందంగా ఎవరైనా వెల్లడించవచ్చు కానీ... కచ్చితంగా వెల్లడించాలన్న నియమం లేదు. న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించి అనేక చర్చలు జరిగాయి. ఆ సమయంలో పలువురు న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు ముందుకు వచ్చారు కూడా. కానీ మరికొందరు మాత్రం దాన్ని వ్యక్తిగత స్వేచ్ఛగా భావించారు. అయితే ప్రస్తుతం ఫుల్ కోర్టు సమావేశంలో ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దీని వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగే అవకాశం ఉంది అనేది జడ్జిలు చెబుతున్నారు. న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటన అనేది చారిత్రాత్మకమైన నిర్ణయం. ఇంతకు ముందు కేవలం సీబీఐ మాత్రమే ఆస్తుల వివరాలను వెల్లడించడం జరిగేది.. కానీ వాటిని వెబ్‌సైట్‌లో పెట్టలేదు. కానీ ఇప్పుడు సీజేఐ, ఇతర న్యాయమూర్తులు అందరూ కూడా తమ ఆస్తుల వివరాలను వెల్లడించాలని నిర్ణయించుకున్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి ముగ్గురు న్యాయమూర్తుల కమిటీని ఏర్పాటు చేశారు. జస్టిస్ యశ్వంత్ వర్మకు కొంతకాలం పాటు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలను అప్పగించకూడదని కూడా నిర్ణయించారు.జస్టిస్ యశ్వంత్ వర్మ 2014 అక్టోబర్ లో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అలహాబాద్ హైకోర్టులో జడ్జీగా ఏడేళ్లు పనిచేసిన తర్వాత, 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆయన చాలా కీలక తీర్పులు ఇచ్చారు.అయితే ఆయన తన ఇంట్లో దొరికిన తన డబ్బు తనది కాదని అంటున్నారు. ఈ ఘటన బయటపడిన తర్వాత న్యాయవ్యవస్థలో జవాబుదారీదనం పై చర్చ పెరిగింది. ఈ క్రమంలో న్యాయవ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వసనీయత పెరిగేలా చేయడానికి కొన్ని సంస్కరణలు అవసరమని చాలా మంది మీడియాలో.. సోషల్ మీడియాలో మాట్లాడటం ప్రారంభిచారు. న్యాయమూర్తులను నియమించే కొలీజియం వ్యవస్థపైనా చర్చ జరుగుతోంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.